## రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ఆనందం

**దేశాన్ని విభజించే కుట్రలను ఆపారు**
**వారందరికీ ఎన్నో కృతజ్ఞతలు: స్టాలిన్ వెల్లడి**

చెన్నై,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): లోక్‌సభలో శుక్రవారం రాజ్యాంగ 131 సవరణ బిల్లు 2026 వీగిపోయింది. దీంతో నల్లచట్టమైన డీలిమిటేషన్‌ని కేంద్రం ఉపసంహరించుకుంది.

మిగతా1 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 19 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 42 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### మహిళా బిల్లు అడ్డుకోవడం ముమ్మాటికి

# భ్రూణహత్యే

**కాంగ్రెస్,ఎస్పీ, తృణమూల్, డిఎంకెలదే ఈ బాధ్యత**

- కుటుంబ పార్టీలతో మహిళలకు న్యాయం జరగదు
- అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరిగేలా సవరణ బిల్లు తెచ్చాం
- రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ దుష్ప్రచారం
- ఈ పాపం ఆ పార్టీలను వదిలి పెట్టదు..
- కుట్రలు, కుతంత్రాలు మహిళా శక్తి చూస్తూ ఊరుకోదు
- జాతిని ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో మోదీ విమర్శలు
- మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు బుద్ధి చెప్పండి
- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ పిలుపు



న్యూఢిల్లీ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): భారత నారీశక్తి ఎదగకుండా కాంగ్రెస్ తదితర విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈ బిల్లును ఆమోదింపచేయకపోవడం తనకు బాధ కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ భ్రూణ హత్యేనని అన్నారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే మిగతా 2లో..

## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

**బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి**
**ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి**
**కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన**
**కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఏ పెంపు**
**13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు**



న్యూఢిల్లీ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని

మిగతా 2లో..



## మహిళా రిజర్వేషన్‌లో

# చిత్తశుద్ధి లేదు

- బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం
- చిత్తుశద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదరుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

**కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్**
**ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతో పాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. మిగతా 12లో..



## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

**డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు**
**అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం**
**తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్**


చెన్నై,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు.

మిగతా 12లో..

### తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన

# తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కేటీఆర్
- జగిత్యాలలో కేసీఆర్ ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలన



జగిత్యాల,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని మిగతా 2లో..

## నల్ల బ్యాడ్జీలతో ఐటిసి కార్మికుల నిరసన

భద్రాచలం,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): కార్మిక సమస్యలు తక్షణం పరిష్కరించాలని కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఐటీసీ కర్మాగారం అడ్మిన్ బ్లాక్ వద్ద పెద్ద ఎత్తున కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించడం లేదని, మిగతా 12లో..

## దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేస్తాం

**బిజెపి ఎంపి లక్ష్మణ్ హెచ్చరిక**

న్యూఢిల్లీ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి, మహిళల హక్కులను విపక్షాలు కాల రాశాయని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మహిళలు కదం తొక్కుతున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది ప్రజలు కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలకు

మిగతా 12లో..

# హార్ముజ్‌పై మళ్లీ పీటముడి

- మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన
- పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు
- వాణిజ్య నౌకలపై ఇరాన్ కాల్పులు



టెహ్రాన్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగు తుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు ప్రకటించింది. అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను తెరిచినప్పటికీ ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో మిగతా 12లో..

# సంపాదకీయం

## విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !

ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓ రకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమగ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్దంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరిస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉంటారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉ ండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కారుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శు క్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9 మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

## భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటివరకు భూముల ధరల పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు. ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ-భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమవుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. సమ్మర్ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములపై వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే నాలుగు రకాల ఫిర్యాదులను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. ఏ శాఖ ఎవరికీ శాశ్వతం కాదని, శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజమని మంత్రి వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో తనపై ప్రతిపక్షం విమర్శలు చేసినప్పుడు ఇతర మంత్రులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. ప్రతిపక్షం ట్రాప్‌లో పడకుండా ఓపికగా సమాధానాలు ఇచ్చానని అన్నారు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై లిస్ట్ తయారు అవుతోందని, సరైన సమయంలో అన్ని విషయాలు బయటకు వస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ఆనందం

మొదటిపేజీ తరువాయి..

డీలిమిటషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేసిన పోరాటం పార్లమెంటులో విజయం సాధించిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. దానిని ఓడించినందుకు ఇండియా బ్లాక్ ఎంపీలకు, మహిళలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ**
**ఆపరేషన్: సిద్దిపేట్ సర్కిల్**
**టెండరు ప్రకటన**

సిద్దిపేట సర్కిల్ పరిధిలో వివిధ విద్యుత్ పనుల నిమిత్తం, SE/Op/Siddipet వారి టెండర్ స్పెసిఫికేషన్ నం.లు T-122/25-26 (గడువు పొడిగించబడినవి), T-01 నుండి T-11/2026-27 (కొత్తవి) కు సంబంధించిన టెండర్ ప్రకటన. బహిరంగ టెండర్ల కోసం, బిడ్ల విక్రయం **20.04.2026న** ప్రారంభమై, **24.04.2026న సాయంత్రం 17:00 గంటలకు** ముగుస్తుంది. బిడ్లను సమర్పించడానికి చివరి **తేదీ 25.04.2026న మధ్యాహ్నం 14:00 గంటలు;** బిడ్లు **25.04.2026న మధ్యాహ్నం 15:00 గంటలకు** తెరవబడతాయి. టెండర్ వివరాలను **www.tgsouthernpower.com** మరియు **http://tender.telangana.gov.in** వెబ్‌సైట్‌లలో చూడవచ్చు. ఫోన్: 8712471034.

**సూపరింటెండింగ్ ఇంజినీర్**
R.O. No. : 999-PP/CL/ADVT/2026-27, Date: 18-04-2026 ఆపరేషన్ సర్కిల్: సిద్దిపేట, TGSPDCL

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

మొదటిపేజీ తరువాయి..

రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు.

## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

మొదటిపేజీ తరువాయి..


ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.

## మహిళా బిల్లు అడ్డుకోవడం ముమ్మాటికి భ్రూణహత్యే

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవన్నారు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్నారు. అన్ని విషయాలను మహిళలు గమనిస్తూనే ఉన్నారు. మహిళలు తమ హక్కు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఎందరో మహిళలు పోరాటం చేశారు. ఎంతో నిజాయతీతో తెచ్చిన బిల్లును ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారు. మహిళా బిల్లు క్రెడిట్ తీసుకోవాలని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశాం. అన్ని రాష్ట్రాలకు సమాన బలం దక్కేలా బిల్లు తీసుకొచ్చాం. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి. ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం విపక్షాలకు ఇష్టం లేదు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ.. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారు.

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య



మొదటిపేజీ తరువాయి..

దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ - పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు.

**LOST OF DOCUMENTS**

I, **Smt Gampala Akhila**, W/o Yadagiri, aged: 40 years, Occ: Agriculture, R/o H.No. 3-41, Chinur Village of Nagireddypet Mandal, Kamareddy District, Telangana State. This notice is hereby given to caution the general public that the below mentioned property that Iam the absolute owner and possessor of agricultural land lies in SY.Nos. 252/P5/1 extent Ac. 1500 gts and 253/P3 extent Ac-0.1700 gts, both are situated at Chinur village shivar of Nagiredypet Mandal, Kamareddy district ahving purchased the same through registered sale deed vide document No. 596/2024 dt: 27-06-2024 but the link document of the said property purchased by my vendor **GOLLA VIJAYA,** W/o Krishna vide registered sale deed vide doc. No. 111/2021 dt: 29-01-2021 issued by the Tahsildar & Jt. Sub-Registrar, Nagireddypet has been lost by me and in spite of my best efforts Iam unable to trace it and it is lost beyond recovery.
The general public are hereby cautioned not to deal with the said lost documents in any manner and any transaction in respect of the above said lost document is void and shall not bind us. If anyone found may handover the documents to the above

**తెలంగాణ ప్రభుత్వము**
రెవెన్యూ శాఖ
జిల్లా కలెక్టర్ కార్యాలయం, కరీంనగర్

**ఫారం-VI**

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము-2013, కేంద్ర చట్టము నెం. 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్(1)ను అనుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ప్రొ. నెం. జి1/1054/2026 తేది: 13.04.2026

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టరు, కరీంనగర్ గారి ఆదేశానుసారము దిగువ నిర్దిష్ట పరచిన గంగాధర మండలం లోని గుములాపూర్ గ్రామ పరిధిలో గల యీ దిగువ షెడ్యూలు నందు చూపబడిన ఎ. (15.09 1/2) గుం.ల భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, స్టేజ్-II, ఫేజ్- 1 క్రింద కాలువ 13 ఆర్ మైనర్ ఆఫ్ డి1 ఆఫ్ ఎల్.ఎం.సి కి.మీ1.050 నుండి కి.మీ. 3.200 (ఎ. 9.12 గుం.లు) & 1 ఎల్ ఎస్ ఎం ఆఫ్ 13 ఆర్ ఆఫ్ డి1 ఆఫ్ ఎల్.ఎం.సి. కి.మీ. 0.000 నుండి కి.మీ.1,450 (ఎ. 5.37 1/2 గుం. లు) వరకు కాలువను త్రవ్వుట కొరకు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారు బావిస్తున్నందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము - 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ ఉత్తర్వు నెం. 47, ఐ&సిఎడి (ఎల్.ఎ.ఆర్ఆర్/ఎ2), శాఖ, తేది: 25-07- 2017 ద్వారా శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, స్టేజ్- II, ఫేజ్-1 ను భూ సేకరణ చట్టము, 2013 (30/2013) లోని దాప్టర్ - II & III ల లోని నిభందనల నుండి మినహాయింపు ఇస్తూ ఆదేశాలను జారీ చేసినారు.
కావున కరీంనగర్ జిల్లాలో గంగాధర మండలం లోని గుములాపూర్ గ్రామ పరిధిలో గల ఎక్కువ లేదా అంతకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న భూమి ప్రామాణిక కొలతల విస్తీర్ణం ఎ. (15.09 1/2) గుం.ల భూమి యొక్క వివరములతో ఈ క్రింద చూపిన విధముగా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామం: గుములాపూర్ మండలం : చొప్పదండి జిల్లా: కరీంనగర్

| సర్వే నెం | భూమి రకం (మెట్ట/తరి) & భూమి విధం (పట్టా / ప్రభుత్వ ఇనాం మొ.) | భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎకరము. గుం.లలో) | పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి/ భర్త పేరుతో సహా | అనుభవదారు(ల) పేరు(లు) తండ్రి/ భర్త పేరుతో సహా | ఇతర వివరములు (నిర్మాణములు, చెట్లు, వగైరా) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| **13 ఆర్ మైనర్ ఆఫ్ డి1 ఆఫ్ ఎల్.ఎం.సి కి.మీ1.050 నుండి కి.మీ. 3.200 వరకు** | | | | | |
| 633 | పట్టా / మెట్ట | 0.13 | బత్తిని సత్తవ్వ (నర్సయ్య) పెరుమాండ్ల సరోజన (మల్లయ్య) | బత్తిని సత్తవ్వ (నర్సయ్య) పెరుమాండ్ల సరోజన (మల్లయ్య) | లేవు |
| 633 | రోడ్డు | 0.01 | రోడ్డు | రోడ్డు | లేవు |
| 739 | పట్టా / మెట్ట | 0.35 | మండలం కనకయ్య (గట్టయ్య) మండలం మల్లేశం (గట్టయ్య) ముదుగంటి హేమలత (వెంకట్ రెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు (నీటిపారుదల ప్రాజెక్టులు) | మండలం కనకయ్య (గట్టయ్య) మండలం మల్లేశం (గట్టయ్య) ముదుగంటి హేమలత (వెంకట్ రెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు (నీటిపారుదల ప్రాజెక్టులు) | |
| 741 | ప్రభుత్వ/ మెట్ట | 0.30 | సమనపెల్లి ఈశ్వరచారి (భూమయ్య) కొలపురి కవిత (దుర్గయ్య) కొలపురి దుర్గయ్య (పోచయ్య) సమనపెల్లి రాజమౌళి (భూమయ్య) కస్నా చంద్రమౌళి (లక్ష్మీరాజం) కస్నా సత్యనారాయణ (లక్ష్మీరాజం) సమనపెల్లి వెంకటాచారి (భూమయ్య) కస్నా వెంకటాచారి (లక్ష్మీరాజం) | సమనపెల్లి ఈశ్వరచారి (భూమయ్య) కొలపురి కవిత (దుర్గయ్య) కొలపురి దుర్గయ్య (పోచయ్య) సమనపెల్లి రాజమౌళి (భూమయ్య) కస్నా చంద్రమౌళి (లక్ష్మీరాజం) కస్నా సత్యనారాయణ (లక్ష్మీరాజం) సమనపెల్లి వెంకటాచారి (భూమయ్య) కస్నా వెంకటాచారి (లక్ష్మీరాజం) | లేవు |
| 743 | పట్టా / మెట్ట | 0.10 | ముదుగంటి వెంకటరెడ్డి (అనంతరెడ్డి) గంట్లా రామ్ రెడ్డి (కిష్టా రెడ్డి) పింగిలి సరోజన (విబీషన్ రెడ్డి) | ముదుగంటి వెంకటరెడ్డి (అనంతరెడ్డి) గంట్లా రామ్ రెడ్డి (కిష్టా రెడ్డి) పింగిలి సరోజన (విబీషన్ రెడ్డి) | |
| 744 | ప్రభుత్వ/ మెట్ట | 0.38 | దొమ్మట రాజమ్మ (లింగయ్య) దొమ్మట లింగయ్య (నర్సయ్య) కొలపురి దుర్గయ్య (పోచయ్య) కొలపురి కవిత (దుర్గయ్య) మండలం రాములు (పోచయ్య) | దొమ్మట రాజమ్మ (లింగయ్య) దొమ్మట లింగయ్య (నర్సయ్య) కొలపురి దుర్గయ్య (పోచయ్య) కొలపురి కవిత (దుర్గయ్య) మండలం రాములు (పోచయ్య) | లేవు |
| 749 | ప్రభుత్వ/ మెట్ట | 0.14 | బుసనవేని గట్టయ్య (మల్లయ్య) బుసనవేని రాజయ్య (వెంకటి) బుసనవేని లచ్చయ్య (వెంకటి) బుసనవేని వెంకటి | బుసనవేని గట్టయ్య (మల్లయ్య) బుసనవేని రాజయ్య (వెంకటి) బుసనవేని లచ్చయ్య (వెంకటి) బుసనవేని వెంకటి | |
| 749 | - | 0.03 | ఒర్రే | ఒర్రే | లేవు |
| 750 | పట్టా / మెట్ట | 0.09 | బుసనవేని చంద్రయ్య (మొండయ్య) | బుసనవేని చంద్రయ్య (మొండయ్య) | |
| 751 | పట్టా / మెట్ట | 0.25 1/4 | ముత్యాల తిరుపతి రెడ్డి (రామ్ రెడ్డి) ముత్యాల పుష్ప (తిరుపతి రెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు | ముత్యాల తిరుపతి రెడ్డి (రామ్ రెడ్డి) ముత్యాల పుష్ప (తిరుపతి రెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| 752 | పట్టా / మెట్ట | 0.20 1/4 | ముత్యాల తిరుపతి రెడ్డి (రామ్ రెడ్డి) అన్నది సత్తమ్మ (వెంకట్ రెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు (నీటిపారుదల ప్రాజెక్టులు) | ముత్యాల తిరుపతి రెడ్డి (రామ్ రెడ్డి) అన్నది సత్తమ్మ (వెంకట్ రెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు (నీటిపారుదల ప్రాజెక్టులు) | లేవు |
| 753 | పట్టా / మెట్ట | 0.03 | శ్రీరామోజు శ్రీనివాస్ (లక్ష్మణాచారి) అన్నాడి వెంకటరెడ్డి (రాజిరెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు | శ్రీరామోజు శ్రీనివాస్ (లక్ష్మణాచారి) అన్నాడి వెంకటరెడ్డి (రాజిరెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| 759 | పట్టా / మెట్ట | 0.21 | కొల్లూరి వీణ (శాంతపు) రావు) పొలుసాని సత్యంరావు (రాజేశ్వర్ రావు) జోగినెపెల్లి శ్రీకాంత్ (సుధాకర్) రావు) | కొల్లూరి వీణ (శాంతపు) రావు) పొలుసాని సత్యంరావు (రాజేశ్వర్ రావు) జోగినెపెల్లి శ్రీకాంత్ (సుధాకర్) రావు) | లేవు |
| 761 | లావుని పట్టా / మెట్ట | 0.24 1/4 | జోగినపెల్లి కమలాకర్ రావు (నారాయణ రావు) జోగినపెల్లి మధుకర్ రావు (నారాయణ రావు) జోగినపల్లి మోహన్ రావు (మాధవ్) రావు) | జోగినపెల్లి కమలాకర్ రావు (నారాయణ రావు) జోగినపెల్లి మధుకర్ రావు (నారాయణ రావు) జోగినపల్లి మోహన్ రావు (మాధవ్) రావు) | లేవు |
| 766 | లావుని పట్టా / మెట్ట | 0.13 | కొస్నా శ్రీనివాస రెడ్డి (పాపయ్య) కొస్నా కరుణాకర్ రెడ్డి (నర్సయ్య) కొస్నా సత్యనారాయణ రెడ్డి(పాపయ్య) కొస్నా అశోక్ రెడ్డి (నర్సయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు | కొస్నా శ్రీనివాస రెడ్డి (పాపయ్య) కొస్నా కరుణాకర్ రెడ్డి (నర్సయ్య) కొస్నా సత్యనారాయణ రెడ్డి(పాపయ్య) కొస్నా అశోక్ రెడ్డి (నర్సయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| 767 | పట్టా / మెట్ట | 0.06 1/2 | కొస్నా మల్లారెడ్డి (రాజిరెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు | కొస్నా మల్లారెడ్డి (రాజిరెడ్డి) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| 771 | పట్టా / మెట్ట | 0.35 | కోస్నా సరోజన (శ్రీనివాస్ రెడ్డి) శ్రీరామోజు శ్రీనివాస్ (లక్ష్మణ చారి) కోడం దివ్యభారతి (అంబాదాస్) కోడం శ్రీనివాస్ (పితాంబర్) | కోస్నా సరోజన (శ్రీనివాస్ రెడ్డి) శ్రీరామోజు శ్రీనివాస్ (లక్ష్మణ చారి) కోడం దివ్యభారతి (అంబాదాస్) కోడం శ్రీనివాస్ (పితాంబర్) | లేవు |
| 772 | పట్టా / మెట్ట | 0.25 1/2 | అప్పిడి నరసింహ రెడ్డి (రాజిరెడ్డి) అప్పిడి సంతోష్ రెడ్డి (నరసింహ రెడ్డి) | అప్పిడి నరసింహ రెడ్డి (రాజిరెడ్డి) అప్పిడి సంతోష్ రెడ్డి (నరసింహ రెడ్డి) | లేవు |
| 773 | లావుని పట్టా / మెట్ట | 0.03 1/4 | అన్నాడి సత్తమ్మ (వెంకట్ రెడ్డి) అన్నాడి వెంకటరెడ్డి (రాజిరెడ్డి) | అన్నాడి సత్తమ్మ (వెంకట్ రెడ్డి) అన్నాడి వెంకటరెడ్డి (రాజిరెడ్డి) | |
| 802 | పట్టా / మెట్ట | 0.05 | పోరండ్ల కవిత (అంజయ్య) పోరండ్ల శ్రీవాణి (అంజయ్య) ఇటిక్యాల కనుకమ్మ (రాజయ్య) ఎల్లయ్య) పోరండ్ల అంజయ్య (మల్లయ్య) అన్నారపు మౌనిక (నవీన్) అన్నారపు నవీన్ (రాజయ్య) | పోరండ్ల కవిత (అంజయ్య) పోరండ్ల శ్రీవాణి (అంజయ్య) ఇటిక్యాల కనుకమ్మ (రాజయ్య) ఎల్లయ్య) పోరండ్ల అంజయ్య (మల్లయ్య) అన్నారపు మౌనిక (నవీన్) అన్నారపు నవీన్ (రాజయ్య) | లేవు |
| - | హద్ది రాస్తా | 0.02 | హద్ది రాస్తా | హద్ది రాస్తా | లేవు |
| 803 | ప్రభుత్వం/ మెట్ట | 0.10 | పోరండ్ల అంజయ్య (మల్లయ్య) ఖరిజు ఖాతా | పోరండ్ల అంజయ్య (మల్లయ్య) ఖరిజు ఖాతా | లేవు |
| 804 | పట్టా /మెట్ట | 0.25 | నాంపల్లి చంద్రయ్య (చిన్న రాజమల్లు) | నాంపల్లి చంద్రయ్య (చిన్న రాజమల్లు) | లేవు |
| | మొత్తం పరిధి | 9.12 | | | |
| **1 ఎల్ ఎస్ ఎం ఆఫ్ 13 ఆర్ ఆఫ్ డి1 ఆఫ్ ఎల్.ఎం.సి. కి.మీ. 0.000 నుండి కి.మీ. 1.450** | | | | | |
| 794 | పట్టా / మెట్ట | 0.05 | మ్యాక వెంకట్ రెడ్డి (మల్లా రెడ్డి) వర్ల అశోక్ (నారాయణ రెడ్డి) | మ్యాక వెంకట్ రెడ్డి (మల్లా రెడ్డి) వర్ల అశోక్ (నారాయణ రెడ్డి) | లేవు |
| 795 | పట్టా / మెట్ట | 0.28 | అల్లెపు అశోక్ రెడ్డి (రాజయ్య) అల్లపు నరసింహ రెడ్డి (ప్రతాప్ రెడ్డి) | అల్లెపు అశోక్ రెడ్డి (రాజయ్య) అల్లపు నరసింహ రెడ్డి (ప్రతాప్ రెడ్డి) | లేవు |
| 797 | పట్టా / మెట్ట | 0.23 | తొంటి మల్లమ్మ (పోచాలు) దోనుపాటి మహిత (శ్రీనివాస్ రెడ్డి) దోనుపాటి గౌతమీ (సత్యనారాయణ) దోనపాటి సత్యనారా యణ (లక్మారెడ్డి) | తొంటి మల్లమ్మ (పోచాలు) దోనుపాటి మహిత (శ్రీనివాస్ రెడ్డి) దోనుపాటి గౌతమీ (సత్యనారాయణ) దోనపాటి సత్యనారా యణ (లక్మారెడ్డి) | లేవు |
| 798 | పట్టా / మెట్ట | 0.30 | ఒంటెల కృష్ణ రెడ్డి (జనార్దన్ రెడ్డి) ఒంటెల లత (కృష్ణ రెడ్డి) | ఒంటెల కృష్ణ రెడ్డి (జనార్దన్ రెడ్డి) ఒంటెల లత (కృష్ణ రెడ్డి) | లేవు |
| 801 | పట్టా / మెట్ట | 0.11 | మ్యాక వెంకట్ రెడ్డి (మల్లారెడ్డి) | మ్యాక వెంకట్ రెడ్డి (మల్లారెడ్డి) | లేవు |
| 802 | పట్టా / మెట్ట | 0.22 | పోరండ్ల కవిత (అంజయ్య) పోరండ్ల శ్రీవాణి (అంజయ్య) ఇటిక్యాల కనుకమ్మ (రాజయ్య) పోరండ్ల అంజయ్య (మల్లయ్య) అన్నారపు మౌనిక (నవీన్) అన్నారపు నవీన్ (రాజయ్య) | పోరండ్ల కవిత (అంజయ్య) పోరండ్ల శ్రీవాణి (అంజయ్య) ఇటిక్యాల కనుకమ్మ (రాజయ్య) పోరండ్ల అంజయ్య (మల్లయ్య) అన్నారపు మౌనిక (నవీన్) అన్నారపు నవీన్ (రాజయ్య) | లేవు |
| 812 | పట్టా / మెట్ట | 0.17 | మాడ లక్మారెడ్డి (రాజిరెడ్డి) | మాడ లక్మారెడ్డి (రాజిరెడ్డి) | లేవు |
| 817 | పట్టా / మెట్ట | 0.14 | మాడ లక్మారెడ్డి (రాజిరెడ్డి) పెరుమండ్ల అనిల్ కుమార్ (అంజయ్య) పెరుమాండ్ల వసంత (మనోజ్ కుమార్) | మాడ లక్మారెడ్డి (రాజిరెడ్డి) పెరుమండ్ల అనిల్ కుమార్(అంజయ్య) పెరుమాండ్ల వసంత (మనోజ్ కుమార్) | లేవు |
| 820 | పట్టా / మెట్ట | 0.22 | బుసనవేని రాజయ్య (వెంకటి) తొడెటి లత (మాధవ్) నీటిపారుదల ప్రాజెక్టులు | బుసనవేని రాజయ్య (వెంకటి) తొడెటి లత (మాధవ్) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| 833 | పట్టా / మెట్ట | 0.07 | గడుగు రాజయ్య (రాజ నర్సయ్య) గడుగు భూమయ్య (రాజ నర్సయ్య) గడుగు లచ్చయ్య (రాజ నర్సయ్య) గడుగు రాములు (రాజ నర్సయ్య) బుసనవేని రాజయ్య (వెంకటి) బుసనవేని లచ్చయ్య (వెంకటి) బుసనవేని లచ్చయ్య (నారాయణ) | గడుగు రాజయ్య (రాజ నర్సయ్య) గడుగు భూమయ్య (రాజ నర్సయ్య) గడుగు లచ్చయ్య (రాజ నర్సయ్య) గడుగు రాములు (రాజ నర్సయ్య) బుసనవేని రాజయ్య (వెంకటి) బుసనవేని లచ్చయ్య (వెంకటి) బుసనవేని లచ్చయ్య (నారాయణ) | లేవు |
| 834 | లావుని పట్టా / మెట్ట | 0.11 1/2 | భూషనవేని ఆగయ్య (లచ్చయ్య) | భూషనవేని ఆగయ్య (లచ్చయ్య) | లేవు |
| 835 | పట్టా / మెట్ట | 0.17 | బద్దెనపెల్లి అంజయ్య (గుండయ్య) బద్దెనపల్లి గంగయ్య (కొమురయ్య) బద్దెనపెల్లి బక్కయ్య (రాజయ్య) | బద్దెనపెల్లి అంజయ్య (గుండయ్య) బద్దెనపల్లి గంగయ్య (కొమురయ్య) బద్దెనపెల్లి బక్కయ్య (రాజయ్య) | లేవు |
| 836 | పట్టా / మెట్ట | 0.19 | వేదిర రవి (మల్లయ్య) వేదిర రవీందర్ (మల్లయ్య) రామడుగు సరిత (మహేందర్) వనపర్తి ఎల్లవ్వ (బాలయ్య) వనపర్తి అంజయ్య (వీరయ్య) | వేదిర రవి (మల్లయ్య) వేదిర రవీందర్ (మల్లయ్య) రామడుగు సరిత (మహేందర్) వనపర్తి ఎల్లవ్వ (బాలయ్య) వనపర్తి అంజయ్య (వీరయ్య) | లేవు |
| 838 | పట్టా / మెట్ట | 0.19 | బొడిగే వెంకట్ స్వామి (భూమ గౌడ్) మోతె గంగా జమున (సలేందర్) బొడిగే సందీప్ (రాములు) బొడిగే లక్ష్మీరాజం (భూమా గౌడ్) బొడిగే శ్రీనివాస్ (లక్ష్మీరాజం) బొడిగే అంజయ్య (లక్ష్మీరాజం) బొడిగే రాజశేకర్ (లక్ష్మీరాజం) | బొడిగే వెంకట్ స్వామి (భూమ గౌడ్) మోతె గంగా జమున (సలేందర్) బొడిగే సందీప్ (రాములు) బొడిగే లక్ష్మీరాజం (భూమా గౌడ్) బొడిగే శ్రీనివాస్ (లక్ష్మీరాజం) బొడిగే అంజయ్య (లక్ష్మీరాజం) బొడిగే రాజశేకర్ (లక్ష్మీరాజం) | లేవు |
| | మొత్తం విస్తీర్ణం | 5.37 ½ | | | |
| | పెద్ద మొత్తము | 15.09 ½ | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013, సెక్షన్ 11(1) ప్రకారము, సంబంధిత భూ యజమానులందరికి తెలియజేయుటకు గాను జారీ చేయనైనది.
భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, కరీంనగర్ మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెక్ట్ కరీంనగర్ గారి కార్యాలయములందు ఉంచడమైనది. ఇట్టిది సంబంధిత వ్యక్తులు, ఏదైన పని దినములందు కార్యాలయ వేళలలో తనఖీ చేసుకోవచ్చును.
తెలంగాణ రాష్ట్రప్రభుత్వము / జిల్లా కలెక్టర్, కరీంనగర్ మరియు భూసేకరణ అధికారి/ ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెక్ట్ కరీంనగర్ గారలు గాని, వారి సిబ్బంది ఇట్టి భూ సేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో యేదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారము,భూమిని త్రవ్వడానికి లేదా భూస్వరూపం తెలువు బోర్ వేయడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికిఅనుమతించనయినది.
సదరు చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, సేకరణకు ప్రతిపాదించిన భూములందు జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా, ఇట్టి ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి, షెడ్యూలులో ప్రకటించిన భూములకు సంబంధించిన ఎవరూ ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/ తాకట్టకు సంబంధించి చర్యలు చేటప్టరాదు.
ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో, వ్యవసాయ బావిలో ఎలాంటి సంబంధము ఉన్నవ్యక్తులైన భూ సేకరణ పై సెక్షన్ 15(1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోగా జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారికి/ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెక్ట్ కరీంనగర్ గారికి లిఖితపూర్వకముగా తెలియచేసుకోవచ్చును.

భూసేకరణ అధికారి & ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెక్ట్ కరీంనగర్ | అదనపు కలెక్టర్, కరీంనగర్ | జిల్లా కలెక్టర్, కరీంనగర్

DIPR RO No: 93/LA-PP/ADVT/Pub/2026-27

## తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టి.ఆర్.పి జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్



**అదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** కుల గణన రిపోర్టును ప్రభుత్వం బహిర్గతం చేయడం తీన్మార్ మల్లన్న చేసిన సుదీర్ఘ పోరాట విజయమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదిలాబాద్ జిల్లా విభాగం కొనియాడింది. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్లన్న చిత్రపటానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవిందర్ మాట్లాడుతూ గత రెండున్నర ఏళ్లుగా శాసన మండలిలో మరియు మార్నింగ్ న్యూస్ వేదికగా మల్లన్న ప్రభుత్వంపై తెచ్చిన ఒత్తిడి వల్లే నేడు నివేదిక ప్రజల ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి మల్లన్న సాధించిన ఈ విజయం చారిత్రాత్మకమని, భవిష్యత్తులోనూ ప్రజా సమస్యలపై ఇలాగే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గంజి సాయి ప్రసాద్, ఆకుల రాజు, ఈరగొల్ల దత్తాత్రి, అలగొంటి శ్రీనివాస్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఐటి, నీట్ చేరే మెరిట్ విద్యార్థులకు అయతి జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్ పరీక్ష

**అదిలాబార్ టౌన్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :**
అదిలాబాదులో పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్‌లో ఐఐటి, నీట్ సీట్ల కోసం చేరే విద్యార్థులకు అయతి జూని యర్ కాలేజ్ (ఐఐటి ఢిల్లీ అలుమ్ని అయిన డైరెక్టర్స్ ఆధ్వర్యంలో) విద్యార్థులకు స్కాలర్షిప్ కోసం గొప్ప అవకాశాన్ని అందిస్తున్నారు. ప్రతిభవంతులైన ఆదిలా బాద్ విద్యార్థుల కోసం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలో ఉత్తమంగా రాణించిన 30 మంది మెరిట్ విద్యార్థులకు పూర్తి ఉచిత విద్య అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ పరీక్షకు రిజిస్ట్రేషన్ పీజ్ పూర్తిగా ఉచితంగా ఉంటుందని వారు తెలిపారు.
**పరీక్ష కేంద్రము :** అరుణ్ సార్ అకాడమీ విద్యానగర్, ఏడిబి న్యూస్ ఛానల్ ఎదురుగా అదిలాబాద్. పరీక్ష సమయము. 26-04 -2026 ఆదివారం. ఉదయం 9 గంటలకు. ఆసక్తిగల విద్యార్థులు క్రింది నంబర్లను సంప్రదించాలని కోరారు. సుధాకర్ రెడ్డి 9391 338989, శ్రీనివాస్ గౌడ్ 6301144800, అరుణ్ 8555894718.

## ఎస్టి సంఘం నిర్మల్ అధ్యక్షుడిగా రాథోడ్ రామారావు ఎన్నిక



**సారంగాపూర్, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ఎస్టీ యూనియన్ నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో రాథోడ్ రామారావు ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. విరికి పలువురు అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఊరుకోం : సుగుణక్క హెచ్చరిక



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** తెలంగాణను అవమానించేలా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క భగ్గుమన్నారు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆసిఫాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి తేజస్వి సూర్య ఫ్లెక్సీని దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి మనోభావాలను, అమరుల త్యాగాలను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. తెలంగాణ ఏర్పాటును అవహేళన చేస్తే సహించబోమని, ఇలాంటివి పునరావృతమైతే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. తేజస్వి సూర్య వ్యాఖ్యలను రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఖండించకపోవడం విడ్డూరమన్నారు. ధనబలంతో గెలిచిన కొందరు బీజేపీ ఎంపీలకు కనీస అవగాహన లేదని, తెలంగాణ ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోల్చడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ప్రధాని మోదీ సైతం విభజనపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారని, అదే బాటలో తేజస్వి సూర్య నడుస్తున్నారని విమర్శించారు.
**మహిళా బిల్లుపై కేంద్రం అలసత్వం :** మహిళా బిల్లు అమలులో కేంద్రం జాప్యం చేస్తోందని సుగుణక్క ఆరోపించారు. డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా బిల్లును వెంటనే అమలు చేయాలన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోదీకి మహిళల సాధికారత గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల హక్కుల కోసం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, డీసీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక డిమాండ్**



**మంచిర్యాల, 18, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యానించడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. బ్రిటీషర్లు భారత్‌ను విభజించిన విధానంతో పోలుస్తూ, ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ వేరుపై చేసిన వ్యాఖ్యలు 4.5 కోట్ల ప్రజల భావోద్వేగాలను దెబ్బతీశాయని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించా లని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కోరారు. అలాగే బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేసిన ఎంపీని సస్పెండ్ చేయాలని బీజేపీ అధి నాయకత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారులు మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రను అవగాహన చేసుకుని మాట్లాడాలని హెచ్చరించారు. దశాబ్దాల పాటు ఆకలి, అన్యాయం, నీళ్లు, నిధులు, విద్యుత్ సమస్యలతో బాధపడుతూ పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశ విభజనతో పోల్చడం క్షమించరాని చర్య అని పేర్కొన్నారు. వేలాది అమరవీరుల త్యాగాలను అవమానించేలా చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా బాధించాయన్నారు. ఇకపై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని, లేకపోతే రాష్ట్రంలో బీజేపీ కార్యకలాపాలకు తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని హెచ్చరించారు. సమావేశం అనంతరం ఉద్యమకారులు "జై తెలంగాణ", "తెలంగాణ అమరవీరులకు జోహార్లు" అంటూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఏ గంగయ్య, కార్యదర్శి కస్తూరి సూర్యం, నాయకులు బి. ప్రభాకర్, జేడీ బీరయ్య, సిహెచ్ వైకుంఠం, కె. రాజిరెడ్డి, డి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి అంగన్వాడి కేంద్రానికి భవనాలు

# త్వరలో కాలిలు భర్తీ చేస్తాం

**- 237మంది అంగన్వాడీలకు 4జి ఫోన్లుపంపిణి చేసిన ఖానాపూర్ ఎంఎల్ఎ బొజ్జు పటేల్ - మంత్రి సీతక్కపై ఆరోపణలు సిగ్గుచేటు**





**ఖానాపూర్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** ప్రతి అంగన్వాడి కేంద్రాలకు స్థలం ఉంటే వెంటనే భవన నిర్మాణాలు పూర్తి చేస్తామని ఖానాపూర్ ఐసిడిఎస్ పరిధిలోగల అంగన్వాడి ఆయా పోస్టులు త్వరలో భర్తీ చేస్తామని ఖానాపూర్ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వ 4జి ఫోన్ లను అంగన్వాడీలు సద్వినియోగం చేసుకోవాలని శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐసిడిఎస్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడీలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబంధిత శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్కపై టిఆర్ఎస్ బిజెపి వాళ్లు 4జీ ఫోన్లకొనుగోలులో అవినీతి జరిగిందని ఆరోపణ చేయడం సిగ్గుచేటటని అన్నారు అవినీతులు చేసే ఆలోచనలు శీతక్కకు లేవని ఆదివాసి బిడ్డగా విప్లవ వాదిగా ఉద్యమాల బాటలో నడిచి బడుగు బలహీనవర్గాల ఆశ జ్యోతిగా నీతి నియమాలతో పలుమార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా ఎదగడం జీర్ణించుకోలేని ప్రతిపక్షాల చౌకబారు విమర్శను తీవ్రంగా ఖండించారు సంబంధిత మంత్రి కాబట్టి మీకు ఈ విషయం తెలియాలని అన్నారు. ఐసిడిఎస్ ఖానాపూర్ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన 237 మంది అంగన్వాడీలకు అందించిన4జీ ఫోన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు ఇందులో గల ప్రభుత్వ అప్లు కాకుండా స్వంత గేమ్స్ ఇతర అప్ లు క్రొడి కరించుకొని విధులకు ఆటంకాలు కలుగ కుండావిని యోగించు చుకోవాసిన బాధ్యత అంగన్వాడీ లదే అని అన్నారు అంగన్వాడి ఆయాల సమస్యల గూర్చి తమను నిజాయితీ నియోజకవర్గంలోని పలువురు కలిసి తెలియపరచిన సమస్యలసమస్యలు త్వరలో నెరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు టికెట్ కమిటీ చైర్మన్ భూషణ్ వైస్ చైర్మన్ మాజీద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కౌన్సిలర్ నిమ్మల రమేష్ నాయకులు గొర్రె గంగాధర్ జమాల్ కురేసి జంగిలి శంకర్ మండల పార్టీ అధ్యక్షులు దొరికేని దయానంద్ మైనార్టీ నాయకులు యూసుఫ్ ఖాన్ జన్నారపు శంకర్ సర్పంచుల మండలపురం అధ్యక్ష కార్యదర్శులు రాజు నాయక్ పోలవేణి సచిన్ కుమార్ మాజీ మార్కెట్ చైర్మన్‌లు ఉప్పల శంకర్ కడార్ల గంగా నరసయ్య శ్రీపాద శేషాద్రి సిడిపిఓ శ్రీలత ఎమ్మార్వో సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తాం







- ఎంపీ ఇల్లు ముట్టడించిన బిజెపి నాయకులు
- అడ్డుకున్న పోలీసులు
- బిజెపి ఆధ్వర్యంలో మంచిర్యాలలో ఆందోళన, రాస్తారోకో

**మంచిర్యాల, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించా లని ఉద్దేశంతో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించడంపై బిజెపి మహిళా నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని హైటెక్ సిటీలో శనివారం ఎంపీ గడ్డం వంశీకృష్ణ నివాసాన్ని ముట్టడించేందుకు బిజెపి నాయకులు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగినప్పటికీ, భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ముట్టడి ఆందోళన చేపట్టారు. అనంతరం రోడ్డుపై రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జోగుల శ్రీదేవి, మహిళా నాయకులు మాట్లాడుతూ, మహిళల రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన చరిత్రను వివరించారు. 1996లో అప్పటి ప్రధాని హెచ్.డి. దేవెగౌడ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టిందని, ఆ ప్రభుత్వం కాంగ్రెస్ మద్దతుపై ఆధారపడి ఉండటంతో బిల్లు చట్టంగా మారకుండా కాంగ్రెస్ అడ్డుకుందని ఆరోపించారు. అలాగే 1998, 1999, 2002, 2003 సంవత్సరాల్లో అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నాలుగు సార్లు ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ, ప్రతి సారి కాంగ్రెస్ మద్దతు లేకపోవడంతో అది నిలిచిపోయిందన్నారు. 2010 లో రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందేందుకు బిజెపి యూపీఏ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని, అయితే లోక్‌సభలోకి వచ్చేసరికి కాంగ్రెస్ వెనుకడుగు వేసి బిల్లును ముందుకు తీసుకురాకుండా అడ్డుకుందని విమర్శించారు. 2023లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లోని ప్రభుత్వం మహిళల రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసిందని, స్పష్టమైన మెజారిటీ నేపథ్యంలో కాంగ్రెస్ మద్దతు ఇవ్వడం తప్ప మరో మార్గం లేకపోయిందన్నారు. అయితే అది కేవలం రూపకల్పిత మద్దతు మాత్రమేనని అ న్నారు. 2023 చట్టం ప్రకారం అమలు 2026 జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మాత్రమే జరగాల్సి ఉండటంతో 2034 లేదా ఆ తర్వాతకు వాయిదా పడే అవకాశం ఉందని, భవిష్యత్తు వాగ్దానంగా కాంగ్రెస్ మద్దతు ఇచ్చిందని అన్నారు. అయితే 2029 ఎన్నికల నుంచే అమలు చేయాలని ప్రతిపాద నలు రావడంతో కాంగ్రెస్ అసలు వైఖరి బయట పడిందని విమర్శించారు. మహిళల రిజర్వేషన్ అమలులోకి వచ్చే కీలక సమయంలో కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు మరోసారి అడ్డుపడుతు న్నాయని, ఇది వారి వక్రబుద్ధిని చూపిస్తున్నదని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ముఖేష్ గౌడ్, జిల్లా నాయకులు బేర సత్యనారాయణ, పచ్చ స్వప్న, మెతె సుజాత, మంద స్వాతి, సురచి స్వాతి, శ్రీరాంపూర్ మహిళా మోర్చా జిట్టవేని రేణుక, శ్రీరాంపూర్ జంక్షన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు బొంగోని శిరిష, గర్మిళ్ల జోన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బైరం లక్ష్మి, పద్మ, మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజు, సత్రం రమేష్, కుర్ర చక్రవర్తి, ప్రధాన కార్యదర్శులు పొన్నవేని సదయ్య, చిరంజీవి, బద్రి శ్రీకాంత్, రమణ, వేణి శ్రీనివాస్, నేరేడుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య విన్న వెంటనే స్పందన

### సర్పంచ్ చొరవపై గ్రామస్తుల హర్షం





**నేరడిగొండ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి) :** గ్రామంలో ఏర్పడిన నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, ప్రజల ఇబ్బందులను గమనించిన లఖంపూర్ గ్రామ సర్పంచ్ సేడమకి సుజాత గంగాధర్ సత్వర చర్యలు చేపట్టారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తడంతో గ్రామస్తులు తమ గోడును సర్పంచ్ వద్ద వెళ్లబోసుకున్నారు. దీనిపై తక్షణమే స్పందించిన సర్పంచ్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా చెడిపోయిన బోరు బావికి కొత్త మోటారును తెప్పించి బిగించారు. నీటి సరఫరాను పునరుద్ధరించడం ద్వారా ప్రజల నీటి కష్టాలను తీర్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున, గ్రామ ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. గ్రామంలో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా నిరంతరం పర్యవేక్షిస్తాం" అని భరోసా ఇచ్చారు. సమస్యను తక్షణమే పరిష్కరించిన సర్పంచ్ సుజాత గంగాధర్‌కి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ అవసరాలను గుర్తించి స్పందించే ప్రజా ప్రతినిధి ఉండటం సంతోషకరమని గ్రామస్తులు కొనియాడారు.

## అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ఖానాపూర్ సీనియర్ పాత్రికేయులు





**ఖానాపూర్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ఖానాపూర్ నివాసులు సీనియర్ పాత్రికేయులు అల్వాల హనుమంతు, సిరిపురం నాగరాజులు ఎంపికయ్యారు అల్వాల హనుమంతు పాత్రికేయ రంగంలో కురువృద్ధులుగా పనిచేసి ప్రస్తుతం లోక జాగరణ పత్రిక ఎడిటర్ గా ఉండగా ఆయన అనేకమార్లు అక్రిడేషన్ కమిటీ మెంబర్గా ఉండి తిరిగి ఎంపిక కావడం హర్షనీయం అలాగే మరో సీనియర్ పాత్రికేయులు ఎలక్ట్రానిక్ మీడియా టీవీ9 రిపోర్టర్గా సంచలన వార్తలను అందించి నిక్కాసైన రిపోర్టర్ గా పేరుగాంచిన సిరిపురం నాగరాజు సైతం ఖానాపూర్ ప్రాంతవాసి కాగా ఆయనకు తొలిసారి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యునిగా ఎన్నుకోవడం పట్ల ఈ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేశారు ఈ పాంత పాత్రికేయుల బస్పాసుల్లో సముచిత స్థానం కల్పిం చాలని సీనియర్ పాత్రికేయులు "ప్రజాజ్యోతి" రిపోర్టర్ మంత్ర రాజం దేవేందర్ కోరుతు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు

**- శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 18,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల 18 సంవత్సరాల లోపు బాలబాలికల కోసం ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే ఉద్దేశంతో ఈ శిబిరాలు ఈనెల 27 నుంచి 21,మే, 2026 వరకు 25 రోజులపాటు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ శిబిరాలలో వాలీబాల్ (20 మంది), ఫుట్‌బాల్ (25 మంది), అథ్లెటిక్స్ (25 మంది), బాస్కెట్‌బాల్ (20 మంది), బాక్సింగ్ (20 మంది) క్రీడల్లో శిక్షణ అందించబడుతుంది. వాలీబాల్ శిక్షణ నస్పూర్‌లోని మనోరంజన్ సముదాయ్‌లో, ఫుట్‌బాల్ మరియు అథ్లెటిక్స్ శిక్షణ న్యూ నాగార్జున కాలనీలోని ప్రాణహిత స్టేడియంలో, బాస్కెట్‌బాల్ మరియు బాక్సింగ్ శిక్షణ శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో నిర్వహించ బడుతుంది. నిపుణులై న జాతీయ, రాష్ట్ర స్థాయి సీనియర్ క్రీడాకారులు మరియు పీ.ఈ.టి మాస్టర్ల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడనుంది. 25 రోజుల శిక్షణ పూర్తి చేసిన వారికి క్రీడా యూనిఫామ్ అందజేయ నున్నట్లు తెలిపారు. శిక్షణ పొందదలచిన అభ్యర్థులు 26,ఏప్రిల్ 2026 లోపు నస్పూర్ మనోరంజన్ సముదాయ్ క్రీడా ప్రాంగణం, శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం, న్యూ నాగార్జున కాలనీ ప్రాణహిత స్టేడియం నిర్వాహకుల వద్ద తమ పేర్లను నమోదు చేసు కోవాలని సూచించారు. **శిక్షకుల కోసం ప్రకటన :** శిక్షణ ఇవ్వదలచిన జాతీయ, రాష్ట్ర స్థాయి సీనియర్ క్రీడాకారులు లేదా పీ.ఈ.టి మాస్టర్లు తమ దరఖాస్తులను జీఎం కార్యాలయం (పర్సనల్ డిపార్ట్‌మెంట్)లో సమర్పించవచ్చని తెలిపారు. ఎంపికైన శిక్షకులకు 25 రోజుల శిక్షణ కాలానికి తగిన పారితోషికం అందజేయ బడుతుందని జీఎం మునిగంటి శ్రీనివాస్ వివరించారు.

## సమస్యల పరిష్కారం కొరకై టిఎన్టీయూసీ కార్మిక బాట






**మంచిర్యాల, 18, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి పరిరక్షణతో పాటు పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం టిఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మిక బాట కార్యక్రమం నిర్వహించారు. గనుల్లో, ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ (ఓసీపీ) డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా పరిశీలించారు. సింగరేణిలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ విధానాలకు, నాలుగు లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ కార్మికులకు పర్మనెంట్ హోదా కల్పించడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపు, పెరిగిన ధరలకు అనుగుణంగా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సొంత ఇల్లు పథకం, పెర్క్‌పై ఐటీ మినహాయింపు, మెడికల్ బోర్డు నిర్వహణ, కొత్త గనుల ఏర్పాటు వంటి పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు. పదవీ విరమణ చేసిన రోజునే కార్మికులకు టర్మినల్ బెనిఫిట్స్ చెల్లించాలని, గ్రాట్యూటీపై ఉన్న సీలింగ్‌ను తొలగించి అధికారుల మాదిరిగా 20 లక్షలు చెల్లించాలని తెలిపారు. 11వ వేతన ఒప్పంద కాలపరిమితి ముగియ నున్నందున వెంటనే 12వ వేతన ఒప్పందం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం ఆర్ఎస్ అధికారులకు 25 లక్షలు పెంచిన విధంగా కార్మికులకు కూడా అదే విధంగా వర్తింపజేయాలని కోరారు. కైరిగూడ ఓపెన్ కాస్ట్‌లో క్యాంటీన్‌లో ఎల్పీజీ గ్యాస్ కొరత కారణంగా కట్టెల పొయ్యిపై వంటలు చేస్తున్నారని, ఇది ప్రమాదకరమని నాయకులు తెలిపారు. కట్టెల పొయ్యి నుంచి ఎగిరే నిప్పు రవ్వలు బొగ్గు డంప్ యార్డులు లేదా ఇంధన ప్రాంతాల్లో పడితే ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నందున వెంటనే గ్యాస్ సరఫరా పునరుద్ధరించాలని జీఎంను కోరారు. ఓసీపీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కోల్ ఇండియాలో అమలు చేస్తున్న ఫస్ట్ కేటగిరి వేతనాన్ని సింగరేణిలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మనెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించి, పేమెంట్ స్లిప్ ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే బెల్లంపల్లి ఏరియా జీఎం కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్, కైరిగూడ ఫిట్ కార్యదర్శి చంద్రమౌళి, డి.అంజన్న, బెల్లంపల్లి ఏరియా కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు గజ్జ దుర్గయ్య, గైన తిరుపతి, బోనగిరి కుమార్, శ్రీనివాస్, ఎండి అన్వర్, గోలేటి ఇంచార్జ్ దుర్గం సోమయ్య, కొమురయ్య, ఎన్.ఓదేలు పాల్గొన్నారు.

## కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్‌కు భారీ లోటు.....

**- 15,424 కోట్ల వినియోగ ప్రతిపాదన**
**- ప్రభుత్వ వాటా పెంపు, వేతన సీలింగ్‌పై కీలక చర్చ**
**- పెన్షన్ ఫండ్ స్థిరత్వంపై బొగ్గు మంత్రిత్వ శాఖలో ఉన్నతస్థాయి కమిటీ మినిట్స్**



**మంచిర్యాల, 18,ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) పరిధిలోని పెన్షన్ ఫండ్ స్థిరత్వంపై 12, మార్చి, 2026న బొగ్గు మంత్రిత్వ శాఖలో ఉన్నతస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్), సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్), సీఎంపీఎఫ్ఓ, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) సంస్థల ప్రతినిధులు, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (బీఓటీ) సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఏప్రిల్ 15న సీఎంపీఎఫ్ఓ కమిషనర్ కార్యాలయం విడుదల చేసింది. సీఎంపీఎఫ్ఓ కమిషనర్ ప్రజెంటేషన్ ప్రకారం పెన్షన్ ఫండ్ ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. సంవత్సరానికి సుమారు 240 కోట్ల లోటు నమోదవుతోంది. బొగ్గు రంగంలో ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గిపోవడం, పెన్షనర్ల సంఖ్య పెరగడం ఈ లోటుకు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. అదనంగా అక్టోబర్ 2017 వరకు యజమాని వాటా కేవలం 1.16 శాతంగా ఉండటం, వేతన సీలింగ్ లేకపోవడం వల్ల ఎగ్జిక్యూటివ్‌లకు అధిక పెన్షన్ చెల్లింపులు జరగడం ఫండ్‌పై భారాన్ని పెంచినట్లు వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వ కంట్రిబ్యూషన్ ఉద్యోగికి నెలకు కేవలం రూ. 26.72 మాత్రమే ఉండటం, అది కూడా రూ. 1,600 వేతన సీలింగ్ ఆధారంగా లెక్కించడం ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్)తో పోలిస్తే చాలా తక్కువగా ఉందని కమిషనర్ తెలిపారు. సమావేశంలో యూనియన్ ప్రతినిధులు డి.డి. రామానందన్, డి.ఎన్. సింగ్ కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్-1998 (సీఎంపీఎస్-1998) ప్రయోజనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గించవద్దని స్పష్టం చేశారు. బొగ్గు కార్మికుల కఠిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యజమానులు ఒకేసారి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. వేతన సీలింగ్ అమలు చేయడం, అడ్మినిస్ట్రేటివ్ ఫండ్ వినియోగం, సీఎంపీఎఫ్ఓ ఆస్తుల మోనిటైజేషన్ ద్వారా నిధులు సమీకరించాలని సూచించారు. సీఐఎల్, ఎస్సీసీఎల్ ప్రతినిధులు తాత్కాలిక పరిష్కారాలతో సమస్య పరిష్కారం కాదని, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులు అవసరమని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కొత్తగా నియమించబడే ఉద్యోగులను యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్/నేషనల్ పెన్షన్ సిస్టమ్ (యూపీఎస్/ఎన్‌పీఎస్) పరిధిలోకి తీసుకురావడానికి కటాఫ్ తేదీ నిర్ణయించాలని సూచించారు. ఎస్సీసీఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) కూడా ఎన్‌పీఎస్ వంటి కాంట్రిబ్యూటరీ పద్ధతుల వైపు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తరపున అదనపు సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ (పెన్షన్) అపరాజితా జగ్గి ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) తరహాలో 15 వేల వేతన సీలింగ్‌ను కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ (సీఎంపీఎస్)లో కూడా అమలు చేయాలని సూచించారు. అలాగే పెన్షన్ లెక్కింపుకు చివరి 60 నెలల సగటు వేతనాన్ని తీసుకోవాలని, ఈపీఎస్‌లో ప్రతి సంవత్సరం యాక్చువేరియల్ మూల్యాంకనం జరుగుతుందని వివరించారు. సమావేశంలో చైర్‌పర్సన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్‌లో ఉన్న 15,424.01 కోట్ల సీఎంపీఎఫ్ఓ నిధులను పెన్షన్ లోటు భర్తీకి మరియు నెలవారీ పెన్షన్ చెల్లింపులకు వినియోగించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ కంట్రిబ్యూషన్‌ను ఈపీఎస్ స్థాయికి పెంచే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అడ్మినిస్ట్రేటివ్ అకౌంట్ నుంచి 0.5 నుండి 0.7 శాతం వరకు నిధులను పెన్షన్ ఫండ్‌కు మళ్లించే అవకాశాన్ని పరిశీలించాలని, సీఎంపీఎఫ్ఓకు చెందిన ఆస్తుల వివరాలు, వాటి వినియోగ స్థితిని సమగ్రంగా సమర్పించాలని ఆదేశించారు. అలాగే నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) విధానానికి మారితే కలిగే ఆర్థిక ప్రభావంపై సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే సీఐఎల్, ఎస్సీసీఎల్ సంస్థలు బొగ్గు ఉత్పత్తిపై టన్నుకు స్వచ్ఛంద విరాళాన్ని రూ. 10 నుంచి రూ. 20కు 16-04-2025 నుంచి పెంచినా, ఫండ్ లోటు తగ్గలేదని సీఎంపీఎఫ్ఓ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పెన్షన్ ఫండ్‌ను కాపాడేందుకు తక్షణ చర్యలతో పాటు దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులు అనివార్యమని సమావేశం తేల్చింది.

# వనపర్తిలో జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే

- ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం: పట్టణ ఎస్సై హరిప్రసాద్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):
విద్యార్థులను సురక్షితంగా పాఠశాలలకు చేర్చడం డ్రైవర్ల ముఖ్య బాధ్యత అని పట్టణ ఎస్సై హరిప్రసాద్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాల్లో





భాగంగా శనివారం జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే సందర్భంగా పట్టణ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్, కళాశాలల బస్సు డ్రైవర్లు, విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులను సురక్షితంగా పాఠశాలలకు చేర్చడం డ్రైవర్ల ముఖ్య బాధ్యత అని అన్నారు. అధిక వేగం, ఓవర్‌లోడింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని హెచ్చరించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డే లక్ష్యం జరిమానాలు విధించడం కాదని, డ్రైవర్లలో బాధ్యతాభావం పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అవగాహన ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.

## జనగణనలో పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలి

- ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనలు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):
జనగణన ప్రక్రియలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు వారికి ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఆదేశించారు. శనివారం మర్రికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో ఖచ్చితత్వం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లే ముందు హౌస్ లిస్టింగ్ బ్లాక్ మ్యాప్ ఆధారంగా తమ పరిధి హద్దులను ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఎవరి పరిధిలో వారే జనగణన చేపట్టాలని, డబుల్ ఎన్యుమరేషన్‌కు ఎట్టి పరిస్థితుల్లో తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఒక కిచెన్ ఆధారంగా ఒక హౌస్‌హోల్డ్‌ను గుర్తించాలని, ప్రజలు సమాచారాన్ని ఇవ్వడంలో సందేహాలు వ్యక్తం చేస్తే, వారి వ్యక్తిగత వివరాలు గోప్యంగానే ఉంటాయని, కేవలం జనగణన కోసం మాత్రమే ఉపయోగిస్తామని వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 89.06 % పోలింగ్ నమోదు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు పోలింగ్ శనివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై ఐదు గంటలకు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల



వరకే దాదాపు ముప్పై శాతం పోలింగ్ నమోదు కాగా సాయంత్రం ఐదు గంటలకు 89.06శాతం ఓట్లు పోలయ్యాయి. ఆరో వార్డులో 1453 ఓటర్లు ఉండగా అందులో 1294 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతకు ముందు పోలింగ్ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాని అడిషనల్ కలెక్టర్ ఫణిందర్ రెడ్డి,జిల్లా ఎస్పీ వినీత్ ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ముగిసేవరకు జాగ్రత్త ఉండాలని సంబంధిత అధికారులు ఆదేశించి వెళ్లారు. సోమవారం మఖ్తల్ స్టేడియం గ్రౌండ్లో స్ట్రాంగ్ రూమ్ లో కౌంటింగ్ నిర్వహిస్తామని ఇన్చార్జి అధికారి నాగ శివ తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ నాగ శివ, మేనేజర్ ఖాదర్ ఖాన్, పాల్గొన్నారు. స్థానిక సీఐ రామ్నాథ్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి కృష్ణ ఎస్సైలు నవీద్ .రేవతి.చారి. శంకరయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం:లబ్ధిదారులకు కలెక్టర్ పిలుపు

గట్టు ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని,లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.గట్టు మండలం చమన్ ఖాన్ దొడ్డి గ్రామంలో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల





ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇప్పటికే ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల కొత్త గృహాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.గృహప్రవేశం చేసిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేసి కానుకలు అందజేశారు.కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామంలో ఒకేసారి పెద్ద సంఖ్యలో గృహప్రవేశాలు జరగడం సంతోషకరమన్నారు.మరో విడతలో ఇండ్లు లేని అర్హులకు కూడా గృహాలు మంజూరు చేస్తామని తెలిపారు.పేదల సొంతింటి కలను నెరవేర్చందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు.గ్రామంలో ప్రతి ఇంటి ముందు మరుగుదొడ్లు నిర్మించి వినియోగిస్తున్నందుకు అభినందించారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. తెలంగాణ లైవ్లీహుడ్ ఇంక్లూజివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా గట్టు మండలంలోని వెనుకబడ్డ 15 గ్రామాలను ఎంపిక చేసి,ప్రతి గ్రామంలో 25 కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.షుగర్,బీపీ వంటి వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధపెట్టి ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని సూచించారు.పిల్లలకు మంచి విద్య అందించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని గ్రామస్తులను కోరారు.అంగన్వాడి కేంద్రాల సేవలను చిన్నారులు,గర్భిణీలు,బాలింతలు వినియోగించుకోవాలని చెప్పారు.ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు సొంతింటి కలను సాకారం చేసుకోవడం అభినందనీయమన్నారు.గతంలో తాటాకు గుడిసెలు ఎక్కువగా ఉన్న ఈ గ్రామంలో ఇప్పుడు పక్కా గృహాలు నిర్మించుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు.వలసలను తగ్గించి,ప్రజలు స్వయం సమృద్ధిగా నిలబడేలా ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదన్నారు.సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామస్తులు ఐక్యంగా ఉండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమానికి ముందు సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎల్టీఎం, భవిష్య భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన డిజిటల్ సేవల భవనాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,గ్రామ సర్పంచ్ భీమయ్య,ఉప సర్పంచ్ రేణుక,హౌసింగ్ డీఈ కాశీనాథ్, తహసిల్దార్ విజయ్ కుమార్,ఎంపీడీవో చెన్నయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెన్సస్ ప్రక్రియకు ఎన్నికలతో సమాన ప్రాముఖ్యత:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మల్దకల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):
సెన్సస్ ప్రక్రియ ఎన్నికలతో సమానమైన ప్రాముఖ్యత కలిగి ఉందని,ఇది కేంద్ర ప్రభుత్వ అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.శనివారం మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన సెన్సస్ గణన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు.సెన్సస్ విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా,క్రమశిక్షణతో పని చేయాలని ఆయన సూచించారు.సెన్సస్‌లో సేకరించే సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఇండ్ల గణనలో ఎలాంటి తప్పులు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఏడాది హౌస్ లిస్టింగ్ పూర్తయిన అనంతరం వచ్చే ఏడాది జనాభా గణన నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన ప్రాంతంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,మ్యాప్ తయారీకి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సరైన మ్యాప్ ఉంటే పనిలో సగం పూర్తయినట్లేనని అన్నారు.ఇండ్ల గణన అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి,ఒక్క తప్పు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు.సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియను విస్తృతంగా ప్రోత్సహించాలని,ఈ విషయాన్ని మహిళా స్వయం సహాయక సంఘాల



సభ్యులు,ఆశా,అంగన్వాడి కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు.ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు జరిగే ఇండ్ల గణన ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్ల పనిని చార్జ్ అధికారులు పర్యవేక్షిస్తూ,అవసరమైన మార్గనిర్దేశం చేయాలని,ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించాలని తెలిపారు.సెన్సస్ హ్యాండ్‌బుక్,మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు.గణనకు సంబంధించి సందేహాలు ఉంటే శిక్షకులను సంప్రదించి వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సమయపాలనతో,పారదర్శకతతో,నిబద్ధతతో పనిచేస్తే సెన్సస్ కార్యక్రమం విజయవంతంగా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మల్దకల్ మండల తహసిల్దార్ ఝాన్సీ,ఎంపీడీవో ఆంజనేయులు,ఎంఈఓ సురేష్,శిక్షకులు నరేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద రహిత తెలంగాణ లక్ష్యం – 'అరైవ్ అలైవ్'తో విస్తృత అవగాహన కార్యక్రమాలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):
తెలంగాణ రాష్ట్రాన్ని రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన





కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం మహబూబ్‌నగర్ జిల్లాలోని పంచవటి విద్యాలయంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవీఎస్ డిగ్రీ కళాశాల నుంచి పంచవటి విద్యాలయం వరకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. పంచవటి విద్యాలయంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన మానవహారం, ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు మంత్రులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, యూటర్న్ వంటి అంశాలపై ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించారు. అలాగే హెల్త్ క్యాంప్, ఐ క్యాంప్ ప్రారంభించడంతో పాటు సీపీఆర్‌పై కూడా అవగాహన కల్పించారు. కొత్తగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్‌ను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 13 నుంచి 18 వరకు రోడ్డు భద్రతపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి రోజూ అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారిని 'గోల్డెన్ అవర్'లో ఆసుపత్రికి చేర్చిన వారికి "రహవీర్" పథకం కింద రూ.25 వేల ప్రోత్సాహకం అందిస్తామని తెలిపారు. ఈ పథకంపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు.
మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ అని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబాలు ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తుచేస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని యువతకు సూచించారు. శాసన మండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని సూచించారు. రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి దేశంలో రోడ్డు ప్రమాదాల తీవ్రతపై వివరాలు వెల్లడించారు. ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి రవాణా నియమాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ బ్లాక్ స్పాట్లను గుర్తించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్, మేయర్ గుమ్మాల మమత తదితరులు పాల్గొన్నారు. చివరగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

## గురుకుల విద్యార్థుల ఘన విజయం-గద్వాలకు గర్వకారణం

గద్వాల ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):
ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల కళాశాలల విద్యార్థులు ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జిల్లాస్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయం.జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణానికి చెందిన చేనేత కార్మికుల పిల్లలు ఈ విజయాలు సాధించడం ప్రత్యేకంగా



గర్వకారణం.చేనేత వృత్తిలో నిమగ్నమై తమ పిల్లల భవిష్యత్తు కోసం గురుకుల కళాశాలలో చేర్పించి,వారి అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న తల్లిదండ్రులు ప్రశంసనీయం.గద్వాల పట్టణానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.
వారిలో:జద్రం దీక్షిత(తండ్రి నాగరాజు)992 మార్కులు,బైపిసి,బాలానగర్ గురుకుల జూనియర్ కళాశాల;ఏటి చరణ్ (తండ్రి రమేష్)990 మార్కులు,యాదాద్రి భువనగిరి సర్వేల్ గురుకుల జూనియర్ కళాశాల;సాక శివ శశాంక్ (తండ్రి వెంకటేష్)979 మార్కులు,ఎంపీసీ,యాదాద్రి భువనగిరి సర్వేల్ గురుకుల జూనియర్ కళాశాల పులిపాటి స్ఫూర్తి (తండ్రి రాఘవేందర్)979 మార్కులు,ఎంపీసీ,బాలానగర్ గురుకుల కళాశాల;బొడుగుల అనుష్ (తండ్రి జగదీష్)973 మార్కులు.ఈ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా కళాశాలలకు,గద్వాల పట్టణానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారు.వీరితో పాటు మరెన్నో పద్మశాలి విద్యార్థులు ఇంటర్మీడియట్‌తో పాటు ఉన్నత విద్యలోనూ రాణించి గద్వాలకు మరింత కీర్తి తీసుకురావాలని పద్మశాలి కుల బాంధవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ శేషదాసుల ఆరాధన కరపత్రాలు విడుదల

మల్దకల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):
అపరోక్ష జ్ఞానులు దాస కూటమికి చెందిన శ్రీ శేషదాసుల 141ఆరాధన మహోత్సవాలు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆదిశిలా క్షేత్రంలో విడుదల చేయడం జరిగింది.శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ శేషదాసు వంశీయులు దీరేంద్ర దాస్, రాఘవేంద్రదాసు,శశాంక,విష్ణుదాస్,దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు



శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహల్లాద రావు ఆధ్వర్యంలో ముందుగా దేవాలయంలో పూజలు నిర్వహించి, కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈనెల 23 నుండి 25 వరకు ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,పట్వారి అరవిందరావు,మధుసూదనా చారి,రవి,చంద్రశేఖర రావు,బాబురావు, వెంకోబారావు,సీతారాంరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,వీరారెడ్డి,పద్మా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట ప్రత్యేక నమోదు కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకారం

మల్దకల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట స్పెషల్ ఎన్రోల్మెంట్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమం'కు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు.విద్యా నమోదు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఝాన్సీ రాణి, మండల అభివృద్ధి అధికారి ఆంజనేయ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులలో కూలీల సంఖ్య పెంచాలి

నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ మండల పరిధిలోని బొందలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో శ్రీమతి చెన్నమ్మ తనిఖీ చేశారు.కూలీలు ఎండలు అధికంగా ఉన్నందున తెల్లవారుజామున ఆరు గంటలకే పనికి రావాలని ఎండ ఎక్కువ కాకముందే తిరిగి ఇంటికి వెళ్లాలని కూలీలకు సూచించారు.పని ప్రదేశంలో కూలీలకు త్రాగునీరు విశ్రాంతి తీసుకోవడానికి నీడ కోసం వేసిన షెడ్డు పరిశీలించారు.కూలీలకు వడదెబ్బ తగలకుండా ఏర్పాటు చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను పరిశీలించి కూలీలు సక్రమంగా కొలతల ప్రకారం పనిచేస్తేనే సరైనకూలీ వస్తుందని కూలీల సంఖ్యను ఇంకా పెంచాలని పంచాయతీ కార్యదర్శి మద్దిలేటిని ఆదేశించారు.అనంతరం నర్సరీని పరిశీలించి ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి తో పాటు పంచాయితీ కార్యదర్శిని అభినదించి బాగా పని చేస్తున్న కూలి తిరుపతయ్యను శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు



చంద్రు,రాము,టి.ఏ రఫిక్,గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.మద్దిలేటి, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి,మేట్లు,కూలీలు పాల్గొన్నారు.

## మహిళలకు రాజకీయ భాగస్వామ్యంపై కాంగ్రెస్ పార్టీ ఆటంకం

**– ఆబోతు రాజు యాదవ్ బీజేపీ నాయకులు**



**నర్సంపేట ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** దేశంలోని మహిళలకు రాజకీయంగా సముచిత హక్కులు కల్పించేందుకు ఎంతో కీలకమైన మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ముందుకు తీసుకువచ్చిన సందర్భంలో, కాంగ్రెస్ పార్టీ ప్రదర్శించిన అడ్డంకి వైఖరి దేశ ప్రజల ముందు బహిర్గతమైంది అని బీజేపీ జిల్లా నాయకులు ఆబోతు రాజు యాదవ్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా సాధికారత గురించి మాటలకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ,అసలు పరీక్ష వచ్చినప్పుడు మహిళల హక్కులను అడ్డుకోవడం దుర్మార్గ రాజకీయానికి నిదర్శనం. దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీకి మహిళల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, అప్పుడే ఈ బిల్లును అమలు చేసేది అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ కాకుండా అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టింది. మహిళలకు 33% రిజర్వేషన్ ఇవ్వాలనే చారిత్రాత్మక అవకాశాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అని అన్నారు.బీజేపీ మాత్రం ఎప్పటికప్పుడు మహిళల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తూవస్తోంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మహిళలకు విద్య, ఉపాధి,రాజకీయ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతోంది.మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా అదే దిశలో ఒక గొప్ప అడుగు అని ఆయన తెలిపారు.దేశంలోని మహిళలు కాంగ్రెస్ పార్టీ యొక్క ఈ ద్వంద్వ వైఖరిని గమనిస్తున్నారని,రాబోయే రోజుల్లో ప్రజలు తగిన సమాధానం ఇస్తారని ఆయన తెలిపారు.మహిళల సాధికారత కోసం పోరాటం కొనసాగుతుందని, బీజేపీ ఎప్పుడూ మహిళల పక్షాన నిలబడుతుందని ఆబోతు రాజు యాదవ్ స్పష్టం చేశారు.దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగడం అత్యంత అవసరమని,అందుకు ఈ బిల్లు కీలకమని తెలిపారు.

## మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి



**నర్సంపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** జీ.జీ.ఆర్ పల్లి బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మక్కలు ఆరబోసిన రైతుల కల్లాలను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకుడు,మాజీ సర్పంచ్ తుత్తురు రమేష్ మాట్లాడుతూ గురిజాలలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో కే.సీ.ఆర్ ప్రభుత్వంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి గురిజాలతో పాటు సొసైటీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మక్కలు కొనుగోలు చేసి రైతులను గత కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నదని అన్నారు.గతంలో జీ.జీ.ఆర్ పల్లి గ్రామం లో రైతులకు ఇబ్బంది ఉండకుండా లారీలను తీసుకువచ్చి గ్రామం లోనే మక్కలు కే.సీ.ఆర్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తు చేశారు.ప్రస్తుతం గురిజాల సొసైటీ పరిధిలోని గ్రామాలలో రైతులు చాలామంది మక్కలు సాగు చేశారని కొనుగోలు కేంద్రం లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గురజాల సొసైటీ పరిధిలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి,న్యాయవాది మోటూరి రవి,మాజీ ఎం.పీ.టీ.సీ బండారి రమేష్,మండల నాయకులు కత్తుల కుమారస్వామి,మాజీ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి,వార్డు సభ్యులు దగ్గుల లింగన్న,యాదవ సంఘం అధ్యక్షుడు తుత్తురు సాంబయ్య,మిట్టపల్లి రాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కత్తుల వెంకటేశ్వర్లు,శీలం కట్టయ్య,బానోత్ జై కుమార్,తుత్తురు గోపాల్,మూలం ఐలయ్య,పురాణి నర్సయ్య,కర్జల కుమారస్వామి,గాలి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

**– రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం**

**– జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి) :** రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడ వచ్చని, రక్తదాతల సేవ స్ఫూర్తి ప్రశంసనీయమని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. శనివారం ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,టిజిఓ అసోసియేషన్, టిఎన్జీఓస్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుం దని, రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని,అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు.జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్సలలో ఎంతో కీలకమని,ముఖ్యంగా ప్రమాదాలు,శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు.జిల్లాలోని ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు.రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ,సంపత్ రావు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ,సంపత్ రావు తోపాటు డిఆర్డీఓచం ద్రశేఖర్, అడిష నల్ డిఆర్డీఓ శ్రీనివాస్, ఉద్యోగ సంఘ ప్రతినిధులు, యువత,వైద్య బృందం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాది

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, (ప్రజా జ్యోతి) :** పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాదియని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ రైతు వేదికలో పోషణ్ పక్వాడ వారోత్సవాలలో భాగంగా మండల స్థాయి పోషణ్ మేళా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరై పలు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్యార్థుల ఎగ్జిబిషన్, స్థానికంగా లభించే వనరులతో తయారు చేసే పోషకాహార పదార్థాల స్టాల్స్, చిరుధాన్యాలతో కూడిన ఆహార ప్రదర్శనలను కలెక్టర్ సందర్శించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు కలెక్టర్ సమక్షంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం కూడా చేపట్టారు.పూర్వ ప్రాథమిక విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రగతి రికార్డులను పరిశీలించి, వారి అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యోగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రతి రోజు కరెక్యులంలో భాగంగా కనీసం 15 నిమిషాల పాటు యోగా చేయించాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించడంతో పాటు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. మహిళలు రక్తహీనత సమస్యకు గురికాకుండా ఉండేందుకు ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు.

గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి, స్థానికులు ఈ సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భజన్ లాల్, కాజీపేట తహసీల్దార్ రాజు, ఎంఈఓ మనోజ్ కుమార్, ఆయుష్ విభాగం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ భాను ప్రకాష్, అంగన్వాడీ సూపర్వైజర్లు సృజన, రజిత, కవిత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్యార్థులు మరియు వారి తల్లులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**డీసీసీ అధ్యక్షులు ఇనగాల**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి) :** హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ భవనంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ వారి ఆర్థిక భారాన్ని తగ్గించామని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలు కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు మరియు వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం ద్వారా మహిళలను"లక్షాధికారులు" చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరా గాంధీ హయాం నుండే కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇస్తోందని, స్థానిక సంస్థల నుండి పార్లమెంట్ వరకు మహిళల వాటా పెరగాలని ఆకాంక్షించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళా కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మహిళా కాంగ్రెస్ పై ఉందన్నారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని, వేధింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.రాబోయే రోజుల్లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలపై ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ, పలువురు ఎమ్మెల్యేలు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనగణనలో నివాస గృహాల లెక్కింపు పకడ్బందీగా చేపట్టాలి





**– జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి) :** జనగణనలో భాగంగా చేపట్టనున్న నివాస గృహాల లెక్కింపును ఖచ్చితత్వంతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్ పేర్కొన్నారు.శనివారం హనుమకొండలోని చైతన్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో, ఈ నెల 18 నుండి 21 వరకు నిర్వహించనున్న గృహ జనగణన మొదటి విడత (హౌస్ లిస్టింగ్) సర్వేకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ పరిధిలో హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల వారీగా చేపట్టే జనగణన ప్రక్రియలో భాగంగా సుమారు 350 మంది ఎన్యుమరేటర్లు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేటాయించిన బ్లాక్‌ల ప్రకారం ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సూచించారు. సేకరించే సమాచారం పూర్తిస్థాయిలో, ఖచ్చితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.జనగణన ప్రక్రియను సాఫీగా నిర్వహించేందుకు బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు, జవాన్లు, ఆర్పీలు సహకరిస్తారని తెలిపారు. శిక్షణ పూర్తయ్యిన వెంటనే బ్లాక్‌ల వారీగా గణన ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిడబ్లుఎంసి అదనపు కమిషనర్ చంద్రశేఖర్, కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, పర్యవేక్షకులు సంతోష్, ట్రైనర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 131వ రాజ్యాంగ సవరణ బిల్లు

# వీగిపోవడం ప్రజాస్వామ్య విజయమే

**– అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్డి డబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ.**



**నర్సంపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని స్వాగతిస్తూ, దీనిని ప్రజాస్వామ్య శక్తుల విజయంగా అభివర్ణించొచని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ( ఏఐ ఎఫ్ డి డబ్ల్యు ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ అన్నారు.నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐఎఫ్ డి డబ్ల్య జిల్లా కమిటి సభ్యురాలు జన్ను. విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల.రాగసుధ మాట్లాడుతూ, మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లు, వాస్తవానికి మహిళల సాధికారత కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం రూపొందించబడిందని,ముఖ్యంగా ఈ బిల్లును డీలిమిటేషన్ ప్రక్రియతో అనుసంధానం చేయడం ద్వారా మహిళల హక్కులను అమలు చేయడంలో అనవసరమైన ఆలస్యం సృష్టించబడిందని అన్నారు.ఈ బిల్లు వీగిపోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి, మహిళల పేరుతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడలు బహిర్గతమయ్యాయని, మహిళల హక్కులను నిజంగా అమలు చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి లేకపోవడం స్పష్టమైందని అన్నారు.దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు హింస, అసమానతలు,ఆర్థిక కష్టాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని,ఇలాంటి సమయంలో మహిళలకు తక్షణ రాజకీయ ప్రతినిధిత్వం అవసరం. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వాగ్దానాలు చేస్తూ వాటిని అమలు చేయడంలో విఫలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశంలోని మహిళలను అవమాన పరిచే విధానాలను మానుకొని తక్షణమే మహిళా రిజర్వేషన్‌ను ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని, డీలిమిటేషన్ వంటి ప్రక్రియలతో మహిళా హక్కులను అనుసంధానం చేయకూడదని, మహిళల సాధికారతకు స్పష్టమైన కాలపరిమితి గల కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని అన్నారు. మహిళల పేరుతో రాజకీయ లాభాలు పొందే ప్రయత్నాలను దేశ మహిళలు తిరస్కరిస్తారని,కేంద్ర ప్రభుత్వం నిజంగా మహిళల పక్షాన ఉందని నిరూపించాలంటే, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏ ఐ ఎఫ్ డి డబ్లు ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళను సమీకరించి ఆందోళన, పోరాటలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మైదం పద్మ, గణిపాక బిందు, బెజ్జంకి పుష్ప, కాకి కోమల, పిట్టల పద్మ, లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఖరికి నిరసనగా బీజేపీ

**మహిళా హక్కులకు ద్రోహమని విమర్శలు**





**పరకాల,ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి) :** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పరకాల బస్టాండ్ సర్కిల్ వద్ద పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, రూరల్ మండలాల అధ్యక్షుడు కాసగాని రాజకుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకుడు డా.పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొని, మహిళా సాధికారతకు అడ్డుపడటం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే నిర్ణయాన్ని వ్యతిరేకించడం ద్రోహమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి మేఘనాథ్, కౌన్సిలర్లు, బెజ్జంకి పూర్ణచారి, కుక్కల విజయ్ కుమార్, పరకాల ప్రధాన కార్యదర్శులు పాలకుర్తి తిరుపతి, గుండె బోయిన నర్సయ్య, జంగిలి రాజేందర్ రావు ,బిజెపి నాయకులు మెంతుల స్వప్నసురేష్, కాచం గురుప్రసాద్, సిరంగి సతీష్ కుమార్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు






**పరకాల,ఏప్రిల్ 18, (ప్రజా జ్యోతి) :** 1944 ఏప్రిల్ 14న ముంబై నౌకాశ్రయంలో జరిగిన భయానక అగ్ని ప్రమాదంలో వీరమరణం పొందిన 66 మంది అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఫైర్ ఆఫీసర్ పరకాల భద్రయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పరకాల భద్రయ్య మాట్లాడుతూ ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నమని పాఠశాలలు, కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, గ్రామీణ ప్రాంతాలలో అవగాహన సదస్సులు మాక్ డ్రిల్స్ అలాగే విద్యుత్ భద్రత, ఎల్పీజీ వినియోగం, గ్యాస్ లీకేజీ నివారణ, అగ్ని ప్రమాద సమయంలో పాటించవలసిన చర్యలపై ప్రజలకు వివరంగా సూచనలు అందించారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు ఫైర్ సర్వీస్ వీక్ వారోత్సవాలలో భాగంగా శనివారం రోజున పరకాల పట్టణంలోని శ్రీ బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్లో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ గోడలకు పోస్టర్లు అంటించి పెట్రోల్ బంకుల్లో అగ్ని ప్రమాద నివారణ చర్యల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ఎఫ్‌పి కృష్ణ కుమార్, సిబ్బంది గణేష్, దిలీప్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## 327యూనియన్ ఆధ్వర్యంలో ఎస్ఈని కలిసిన నాయకులు





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ములుగు జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.బిక్షపతిని విద్యుత్ శాఖ 327 యూనియన్ ఆధ్వర్యంలో శనివారం 327 యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గుర్రం ఉదయ భాస్కర్ సమక్షంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు నూతనంగా వచ్చిన సూపరింటెండెంట్ ఇంజనీర్ బిక్షపతిని పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు తన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎస్ఈని కలిసిన వారిలో 327 యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గుర్రం ఉదయ భాస్కర్ తోపాటు యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు దండు రామచందర్,డివిజన్ కార్యదర్శి వేణు,327 యూనియన్ సభ్యులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ విద్యార్థులకు వేసవిలో కొత్త ఆశ

గరిడేపల్లి, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):
ఇంటర్మీడియట్‌లో తప్పిన మరియు ఇంప్రూవ్మెంట్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో ప్రత్యేక వేసవి తరగతులు నిర్వహిస్తున్న ట్లు ప్రిన్సిపాల్ జె.ప్రసన్న కుమారి తెలిపారు.పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసా చారి ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులు 13 ఏప్రిల్ నుండి 12 మే వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి రోజు సబ్జెక్ట్ వారీగా అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన నిర్వహిస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి




చేస్తున్నారని ముఖ్యంగా పరీక్షల్లో ఎదురయ్యే సమస్యలపై దృష్టి సారిస్తూ, మోడల్ పేపర్లు,ప్రత్యేక మార్గదర్శ కంతో విద్యార్థులను సిద్ధం చేస్తున్నామన్నారు.ఈ వేసవి తరగతులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి,మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నాయి అని అన్నారు "తప్పిదం తాత్కాలికమే విజయం శాశ్వతం"అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తు కు బలమైన అడ్డుగోడగా నిలుస్తుందని ప్రసన్న కుమారి పేర్కొన్నారు.విద్యార్థినులకు హాస్టల్ వసతి కలదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అత్యధిక మార్కులు సాధించాలని కోరారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు చెక్

### మెడికల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్ నాయక్

గరిడేపల్లి,ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):
గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని మెడికల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్ నాయక్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామంలో హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు,యువతులు ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవ చ్చని తెలిపారు.ఈ వ్యాక్సిన్ 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుందని,అవసరమైతే పెద్ద వయస్సు వారూ వైద్యుల సూచన మేరకు తీసుకోవచ్చని సూచించారు. హెచ్‌పీవీ వైరస్ వల్ల గర్భాశయ క్యాన్సర్ ఎక్కువగా వస్తుండటంతో,ఈ వ్యాక్సిన్ ను ముందస్తు జాగ్రత్తగా తీసుకోవడం చాలా అవసరమని నిపుణులు పేర్కొన్నారు.ప్రభుత్వం కూడా ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం చర్యలు తీసుకోవాలని వైద్యులు కోరారు.గర్భాశయ క్యాన్సర్‌ను పూర్తిగా నివారించేందుకు వ్యాక్సిన్‌తో పాటు పర్యాయపరీక్షలు కూడా చేయించుకోవాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ 12 మందికి వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం వేణు,హైస్కూల్ హెడ్ మాస్టర్ నర్సకుమారి,పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.అఖిల్ కిషోర్, హెచ్‌ఈఓ సురేందర్,రవళి, ఏఎన్‌ఎంలు సునీత,ఎస్‌కే రజియా కే.శ్రీను,ఆశా వర్కర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పునాది... జనగణన శిక్షణ ప్రారంభం

### జనగణనతోనే దేశ అభివృద్ధి దిశ స్పష్టత
### ఎమ్మార్వో స్రవంతి

గరిడేపల్లి,ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):
జనగణన దేశ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఎమ్మార్వో ఎన్.స్రవంతి పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు జడ్పిహెచ్‌ఎస్ హై స్కూల్ లో భారత జనగణన–2027లో భాగంగా హౌస్‌లిస్టింగ్ & హౌసింగ్ సెన్సస్ (హెచ్ ఎల్‌ఓ) శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ శిక్షణలో సూపర్వైజర్లు,ఎన్యూమరేట



ర్లకు మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మార్గదర్శకం చేశారు.ట్రైనర్లు సూచించిన విధంగా ప్రతి ఇంటి సమాచారాన్ని కచ్చితంగా సేకరించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రతి ఇంటి సమాచారం సరిగ్గా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన డేటా అందుతుందని, అదే ఆధారంగా సంక్షేమ పథకాలు రూపొందుతాయని పేర్కొన్నారు.మండలంలో మొత్తం 112 మంది సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్లకు మూడు బ్యాచ్‌లుగా శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.ప్రతి బ్యాచ్‌కు మూడు రోజుల పాటు శిక్షణ అందిస్తున్నామని, తొమ్మిది రోజుల పాటు ఈ ట్రైనింగ్ కొనసాగుతు న్నట్లు తెలిపారు.ట్రైనర్లు చెప్పిన విధంగా జాగ్రత్తగా, నిష్పక్షపాతం గా వివరాలు సేకరించాలని సూచించారు ప్రజలందరూ సహకరించి నిజమైన వివరాలు అందించాలని,జనగణన విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ప్రణాళిక అధికారి కిషన్,మండలం ఏఎస్‌ఓ గోపి,ట్రైనర్లు జి.దయాకర్ ఆర్.రవీందర్,ప్రధానోపాధ్యాయురాలు వై.నర్సకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జలవిద్యుత్ కేంద్రంలో ఫైర్ మాక్ డ్రిల్

**సమయస్ఫూర్తితోనే ఆస్తి,ప్రాణ నష్టం నివారణ**

**ప్రమాద నివారణలో తొలి నిమిషాలే కీలకం**

**స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్,ఇన్స్పెక్టర్లు శ్రీనివాస రావు,ప్రతాప్ నాయుడు పిలుపు**

నాగార్జున సాగర్,ఏప్రిల్ 18 ప్రజజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక లో భాగంగా నాగార్జున సాగర్ జలవిద్యుత్ కేంద్రంలో శనివారం ఫైర్ మార్క్ డీల్ నిర్వహించారు,తెలంగాణ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ మరియు జోన్ డీఐజీ ఆదేశాలతో నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,జెన్కో ఇన్స్పెక్టర్,ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో జల విద్యుత్ కేంద్రంలో ఫైర్ మార్క్ డీల్



నిర్వహించారు, ఈ కార్యక్రమానికి,జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్,సూపరెంట్ ఇంజనీర్ రఘురాం,పాల్గొన్నారు,అనుకోకుండా మంటలు చెలరేగినప్పుడు తక్షణమే స్పందించే తీరు,అత్యవసర మార్గాల వినియోగంపై అవగాహన,కల్పించారు జెన్కో ఫైర్ ఆఫీసర్ మరియు సిబ్బంది, సమన్వయంతో అగ్నిమాపక యంత్రాలను ఎలా ఆపరేట్ చేయాలో ప్రత్యక్షంగా వివరించారు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా ఆస్తులను,విద్యుత్ కేంద్రాన్ని రక్షించుకోవడం లో ప్రతి ఒక్కరూ అగ్నిమాపక నియమాలపై అవగాహన కలిగి ఉండాలి.ప్రమాదం జరిగిన మొదటి కొన్ని నిమిషాలు అత్యంత కీలకం, ఆ సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే భారీ నష్టాన్ని నివారిం





చవచ్చు, అనంతరం జెన్కో ఇన్స్పెక్టర్ ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ ఇలాంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం వల్ల సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,అత్యవసర సమయాల్లో భయాందోళనలకు గురికాకుండా ప్రాణ,ఆస్తి నష్టాన్ని అడ్డుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్, ఎస్సై వెంకటేశ్వర్లు,ఏ ఎస్ఐలు,పుల్లయ్య మహమ్మద్,ఎస్ పి ఎఫ్ సిబ్బంది,జెన్కో డీఈలు,ఏఈలు,ఇతర జన్కో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి

### ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్
### లెంకలపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మర్రిగూడ, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ అన్నారు.మర్రిగూడ మండలంలోని






లెంకలపల్లి గ్రామంలో నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను శనివారం రోజు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో ఈఎల్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఆయన స్వయంగా బ్యాట్ పట్టి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలన్నదే తన ఆకాంక్ష అని, యువతను సన్మార్గంలో నడిపించేందుకు, క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నిరంతరం సమాజ సేవలో ఉంటూ, పేదలకు అండగా నిలుస్తున్న భాస్కర్, క్రీడల పట్ల చూపుతున్న మక్కువను స్థానికులు కొనియాడారు. ఆయన అందిస్తున్న ప్రోత్సాహం కేవలం ఆటలకే పరిమితం కాకుండా, విద్య, ఆరోగ్య రంగాల్లో కూడా విస్తరించి, ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతోందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతిగా 50,016 రూపాయలు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 25,016 రూపాయలను అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో మెలగాలని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. మైదానంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, అంపైర్ల నిర్ణయమే ఫైనల్ అని భావించి, నిబంధనలకు కట్టుబడి ఆడాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి క్రీడాకారుడు తగినంత నీటిని తీసుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఈఎల్వి ఫౌండేషన్ ఇంచార్జ్ ఐ.నరసింహ గౌడ్ పర్యవేక్షణలో టోర్నమెంట్ నిర్వహణ సాగుతుండగా, ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఎం.సతీష్ అశోక్, వెంకటేష్, శ్రీకాంత్, కిరణ్, కృష్ణ,ఎ. సతీష్,నరసింహ ఉన్నారు.గ్రామస్తులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆటను విక్షిస్తున్నారు.

## ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి

నల్గొండ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం





సేకరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మిన తర్వాత మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. శనివారంరైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావి, ఎస్ఎల్ బీ సీ మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలోని ధాన్యపు రాశులు, తేమ, తాలు, తరుగు తదితర వివరాలను తెలుసుకోవడమే కాకుండా ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రెండుచోట్ల రైతులు, హమాలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ధాన్యం సేకరణ పాలసీకి విరుద్ధంగా ఎవరు సేకరణ చేయకూడదని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ప్రమేయం ఉండరాదని, కొనుగోలు కేంద్రంలో రైతు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మాత్రమే సంబంధం ఉంటుందని, ధాన్యం అమ్మిన వెంటనే రైతుకు పక్కా రశీదు ఇవ్వాలని, అనంతరం రైతు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రం నుండి మిల్లులకు ధాన్యాన్ని పంపించిన తర్వాత మీల్లులకు వెళ్లాల్సిన బాధ్యత అధికారులదేనని, ధాన్యం విషయంలో రైస్ మిల్లర్ల పెత్తనం కుదరదని, గతంలో పద్ధతి చెల్లదని ఆయన స్పష్టం చేశారు. తాలు, తరుగు, తేమకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రైతులు కొనుగోలు కేంద్రంలోనే పరిష్కారం చేసుకోవాలని, మిల్లర్లకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం క్వింటాలకు 45 రూపాయలు మాత్రమే హామాలీ చార్జీ తీసుకోవాలని, అంతకు మించి ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఎఫ్ సి ఐ గైడ్ లైన్స్ ప్రకారం రబీ ధాన్యం కొనుగోలు కు సంబంధించి తేమ, తరుగు వంటివి కొనుగోలు కేంద్రం లోనే ముందే చూసుకోవాలని, రైతుల సొంత ఖర్చులతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువస్తారని, తాలు, తరుగు పేరుతో వారిని ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, శాస్త్రీయంగా మద్దతు ధర వచ్చేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంటా వేయకముందు తాలూ, తరుగు, తేమ హమాలీ పేరుతో కొనుగోలు కేంద్రాలలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇకపై ఇలాంటివన్నీ ఉండడానికి వీలులేదని, ధాన్యం సేకరణ విధానాల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎవరైనా తేమ, తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని అన్నారు. ఇకపై ఇలాంటి అన్ని ఆపివేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తరుగు, తాలు, తూకం పేరిట అనవసరంగా మిల్లుల వద్ద లారీలను ఆపుతున్నారని, లారీకి 10 క్వింటాళ్ల చొప్పున తరుగు తీస్తున్నారని, ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించాలని కోరారు. రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న మాట్లాడారు. రైతు సంక్షేమ కమిషన్ మెంబెర్ సెక్రెటరీ గోపాల్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్‌ఓ, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ రైతు రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యానికి రక్షణ కవచం హెచ్‌పీవీ వ్యాక్సిన్

### జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా, కోటిరత్నం

గరిడేపల్లి,ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):
బాలికల ఆరోగ్య రక్షణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కోటిరత్నం అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 సంవత్సరాలు పూర్తై 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకా తీసుకోవాలని సూచించారు.ఈ వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణ



కల్పిస్తుందని పేర్కొన్నారు. హెచ్‌పీవీ టీకా వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని,తల్లిదండ్రులు అపోహలు పెట్టుకోకుండా ముందుకు వచ్చి తమ పిల్లలకు టీకా వేయించాలని కోరారు.ప్రతి శిశువుకూ వ్యాధి నిరోధక టీకాలు 100 శాతం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఉదయం 9:30 గంటలకు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.టీకా వేయించుకునే బాలికలు తల్లిదండ్రులతో కలిసి హాజరు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహ,స్టాఫ్ నర్స్ యశోద,ఎల్‌టిం సురేష్,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## రెండో వార్డులో ఉండే సమస్యలను పరిష్కరిస్తా

### ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

ఆలేరు ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):
సోమరాజు గూడెం,బుడగజంగాల కాలనీ ఏరియాలో ఉండే సమస్యలను పరిష్కరిస్తామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వార్డు సందర్శించి శానిటేషన్ కార్యక్రమాలను పరివేక్షించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు వానరాశి



మరియమ్మ మార్క్, పస్తాం ఆంజనేయులు, జూకంటి సంపత్, వార్డు సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

### బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### చైర్మన్ మానస స్వర్ణ,సుమన్

నాగార్జునసాగర్ ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి:
నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పోషణ్ పక్వాడా ఉత్సవాల్లో భాగంగా శనివారం పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ,సుమన్ హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్




మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు మరియు చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తల్లి మరియు శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనుముల సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ,సమాజంలో బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. అమ్మాయిలకు 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని,చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించారు.అనంతరం చట్టంపై అవగాహన కల్పిస్తూ,బాలల హక్కుల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.ప్రస్తుత కాలంలో యువత సోషల్ మీడియాకు బానిసలు కాకూడదని,సైబర్ బుల్లింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యా బోధన పిల్లల మేధో వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,సాగర్ బాబు,జానకి వెంకటేష్, రమణ సైదులు, వెనిషా రాజేష్,పగడాల నాగరాజు,సూపర్ వైజర్ వెంకాయమ్మ, హెల్త్ డిపార్ట్మెంట్ లింగయ్య,మున్సిపాలిటీ భరద్వాజ,అంగన్వాడీ టీచర్లు పుష్ప, రాజేశ్వరి,నిర్మల,దేవిక, ఆదిలక్ష్మి ,సైదమ్మ, సరళ,నయీము,పర్వీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోధన్‌లో అర్రైవ్ అలీవ్ డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు





ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్. 18. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా ఈరోజు అర్ గార్డెన్ పరిసర ప్రాంతంలో నిర్వహించిన 'అర్రైవ్ – అలీవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. అచ్చంపల్లి క్రాస్ రోడ్ నుండి ఏ ర్ గార్డెన్ వరకు గుర్తించిన ప్రమాదకర బ్లాక్ స్పాట్ ప్రాంతాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తూము పద్మ శరత్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై చైతన్యం పెంచారు. ఈ సందర్భంగా బోధన్ హెచ్ ఓ వెంకట్ నారాయణ గట్టిగా హెచ్చరిస్తూ, "మద్యం సేవించి వాహనాలు నడపడం అంటే ప్రాణాలతో ఆటలాడినట్టే. డ్రింక్ అండ్ డ్రైవ్ కారణంగా అనేక అమాయకుల ప్రాణాలు పోతున్నాయి. ఎవరూ మద్యం తాగి బైకులు, వాహనాలు నడపకూడదు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని స్పష్టం చేశారు. పట్టణ ప్రజల భద్రత కోసం అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, ఇకపై డ్రింక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాణం విలువైనది – జాగ్రత్తే రక్షణ!మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దు... మీ కుటుంబాన్ని కాపాడండి, సమాజాన్ని రక్షించండి!

### ప్రజల మధ్యకు పోలీసులు

## ఏ రైవ్ ఏ లైవ్‌తో భద్రతపై చైతన్యం





ఇందల్వాయి( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 18 ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగాఎర్రివ్ ఏ లైవ్ కార్యక్రమంలో ఈరోజు నిర్వహించబడింది ఈ కార్యక్రమాన్ని సిపి శ్రీ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఈరోజు రోడ్డు ప్రమాదాల నివారణకు నిర్వహించబడింది ఈ కార్యక్రమం గన్నారం చంద్రాయన్ పల్లి గ్రామాల పరిధిలో బ్లాక్ స్పాట్స్ వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమానికి ధర్పల్లి సీఐ బిక్షపతి ఎస్సై వెంగల్వాయి సందీప్ ఎం వి ఐ కిరణ్ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు చట్టాలపై అవగాహన ట్రాఫిక్ నియమాల పట్టింపు సైబర్ నేరాల నివారణ. మహిళా భద్రత వంటి అంశాలపై వివరించారు పోలీసులు ప్రజలకు విన్నతించారు అప్రమత్తంగా ఉండాలని. అనుమానస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను పోలీస్ దృష్టికి తీసుకురావాలని అధికారులు వాటిని శ్రద్ధగా విని ప్రజల చర్యలు తీసుకుంటావని హామీ ఇచ్చారు

### 30 ఏళ్లుగా ఉపయోగిస్తున్న

## భూమిపై వివాదం గ్రామస్తుల ఆందోళన




ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 18 ఇందల్వాయి మండల కేంద్రంలోని లోలం గ్రామంలో ఇటీవల భూ వివాదం కారణంగా ఉద్రిక్తత నెలకొంది సర్వే నంబర్లు 207.208.209. ఆరు ఎకరాల6. 20 గుంటల అసైన్మెంట్ భూమిని కొందరు పెత్తందారులు అసైన్మెంట్ భూమిని పట్టా చేసుకొని గ్రామస్తులతోని వాగు వాదానికి దిగుతున్నారు ఈ సంబంధిత భూమి 30 40 సంవత్సరాలుగా గ్రామస్తులు సమూహికంగా వినియోగిస్తున్నారు పాడి గేదల కోసం మంద పెట్టడం కుంటలో చేపలు పెంచడం ఖాళీ ప్రదేశంలో వడ్లు పోసుకోవడం వంటి పనులను ఈ భూమిలో నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే ఇటీవల కొందరు పట్టేదారులమని బొండ్ల చిన్నన్న. పరిమళ నడిపిన. ముత్యం సీతారాం. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఈ భూమి మా సొంతమని పేర్కొంటూ గ్రామస్తులను అడ్డగిస్తున్నారు అని గ్రామస్తులు వాపోయారు ఈ విషయంపై అధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్వో ను గ్రామస్తులు కోరడమైనది. కబ్జా చేసుకునిచేసుకుని ఊరు మీద బర్రెలకు గాని వడ్లు పోసుకోవడం గాని స్థలం లేకుండా చేస్తున్నారు వీరిపై కఠిన చర్యలు తీసుకుని ఇచ్చిన పట్టాలు రద్దు చేయాలని గ్రామస్తులు కోరడమైనది ఎమ్మార్వ స్పందించి నాతో సాధ్యమైనంత మట్టుకు సహకరిస్తానని ఎమ్మార్వో చెప్పడమైనది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ విడిసి గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### మానవత సదన్ పిల్లల

## సమక్షంలో అన్విక జన్మదిన వేడుకలు



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) డిచ్పల్లి మానవత సదన్ పిల్లల ఆధ్వర్యంలో ఇందల్వాయి మండల లోని తీర్మాన్ పల్లి గ్రామానికి చెందిన తెడ్డు కళ్యాణి మహేందర్ ల కుమార్తె అన్విక మూడవ జన్మదిన వేడుకలు మానవత సదన్ పిల్లల ఆధ్వర్యంలో జరుపుకున్నారు, మానవత సదాం పిల్లల ఆధ్వర్యంలో మా కూతురు మూడవ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందకరంగా ఉందని మానవత సదన్ పిల్లలు వాళ్ళ దగ్గర కూర్చుని ప్రేమానురాగాల మధ్య ఇలాంటి జన్మదినం వేడుకలను జరుపుకోవడం వారందరి ఆశీస్సులు మా కుమార్తె అన్విక అందుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని ఈ సందర్భంలో చెడు మహేందర్ తెలిపారు,

## మైలారం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



సిరికొండ మండలం ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 18 : మైలారం గ్రామంలో ×ఐజమీా ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మైలారం సర్పంచ్ సధనాంద్ గారు అధ్యక్షత వహించగా, ఉప సర్పంచ్ నితీష్, వార్డు సభ్యులు చిన్నదాస్, వీడీసీ సభ్యులు గంగాకిషన్, అల శ్రీనివాస్, గోరె మోహన్ మరియు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి గారి దూరదృష్టి నాయకత్వంలో రైతుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని కొనియాడారు. రైతులకు న్యాయమైన ధర లభించేలా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం ప్రభుత్వ కృషికి నిదర్శనమని తెలిపారు. అలాగే నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారి కృషి వల్లనే ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, రైతుల సమస్యలు పరిష్కారమవుతున్నాయని ప్రశంసించారు. రైతుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని, భవిష్యత్తులో ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉగ్రవాయిలో రైతులకు సొసైటీ ఎఫ్‌పిఓ సభ్యత్వాలు

### – సహకార వ్యవస్థ బలోపేతానికి ముందడుగు




కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి): కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో రైతులకు సొసైటీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రైతులు సహకార సంఘాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా ఆర్థికంగా బలపడటం, పంటల అభివృద్ధి సాధించడం, అలాగే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు సమూహంగా ముందుకు రావడం చాలా అవసరమని తెలిపారు. సొసైటీ సభ్యత్వాల ద్వారా రైతులకు తక్కువ వడ్డీపై రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు ఇతర వ్యవసాయ అవసరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని సూచించారు. గ్రామంలో మొత్తం 20 మంది రైతులు సొసైటీ సభ్యత్వాలను స్వీకరించడం విశేషం. సభ్యత్వాలు పొందిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో సొసైటీ ద్వారా మరింత సహకారం పొందగలమనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు సతీష్ కుమార్, శివ కుమార్, రంజిత్, వినోద్ తదితరులు పాల్గొని రైతులకు సభ్యత్వాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఏ సి ఎస్)లో సభ్యత్వ నమోదు కోసం రూ. 350 ఫీజు నిర్ణయించగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ పి ఓ)లో సభ్యత్వం కోసం రూ. 2000 ఫీజుతో నమోదు చేపట్టారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు, ఫోటోలను సమర్పించి రైతులు ఉత్సాహంగా సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉగ్రవాయి గ్రామంలో సహకార వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు రైతుల ఐక్యత, ఆర్థికాభివృద్ధికి ఇది ఒక కీలక అడుగుగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## వాహనదారులకు ఉచిత హెల్మెట్ల పంపిణి




నాగిరెడ్డిపేట్,ఏప్రిల్18(ప్రజాజ్యోతి): ప్రయాణ సమయంలో ప్రమాదాల నుంచి బయటపడేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో అరైవ్-అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. డీఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ సురక్షితమని తెలిపారు. ప్రయాణ సమయంలో సెల్ ఫోన్ల కంటే ముందుగా హెల్మెట్ పెట్టుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్లలో ప్రయాణం చేసే సమయంలో విధిగా సీటు బెల్టు ధరించాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు ప్రమాదంలో ప్రాణం పోతే తిరిగి రాదని, ఓ కుటుంబం ఆధారం కోల్పోతుందని అన్నారు. వాహనదారులు కొద్ది దూరమే వెళ్తున్నామని చాలా వరకు హెల్మెట్లు ధరించడం లేదని, ఈ స్వల్ప నిర్లక్ష్యమే ప్రాణాల మీదకు తెస్తుందని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ రక్షణ కవచం అన్నారు. రోడ్ల పైన మనం జాగ్రత్తగా వెళ్తున్నా ఒక్కోసారి ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయని, ఇటువంటి పరిస్థితుల్లో హెల్మెట్ ఉన్నట్లయితే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు అన్నారు. గత సంవత్సరంలో 272 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతే, ఈ సంవత్సరం 224 వరకు తగ్గించామని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యమని ఇందులో అందరు భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం లింగంపల్లి గ్రామానికి నీరుడి రాజు సహకారంతో 50 మంది వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ ఉన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం




బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 18ప్రజా జ్యోతి బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కూటమి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమం సందర్భంగా నాయకులు నినాదాలు చేస్తూ కాంగ్రెస్ కూటమి నిర్ణయాన్ని ఖండించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నారీశక్తి వందన్ చట్టం ద్వారా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తుచేశారు. మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టానికి విస్తృత మద్దతు లభించిందన్నారు. అయితే, పార్లమెంటులో ఈ బిల్లుకు కాంగ్రెస్ కూటమి ఎంపీలు వ్యతిరేకంగా ఓటు వేయడం మహిళల సాధికారతకు విరుద్ధమని ఆయన విమర్శించారు. మహిళల హక్కులను కాపాడాల్సిన పార్టీలు ఇలాంటి కీలక అంశాల్లో వ్యతిరేకంగా నిలవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా మహిళలు కాంగ్రెస్ పార్టీ కుట్ర మహిళల అభ్యున్నతికి అడ్డుపడుతున్న వారికి రానున్న ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకోవడం సమంజసం కాదనన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చిదుర సాయిలు జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్ పాశం ఆమని భాస్కర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు అనిల్ సిద్ది బాలరాజ్ రామకృష్ణ రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ మహిళా నాయకులు రేణుక విజయలక్ష్మి లక్ష్మి ఐశ్వర్య యమునా సవిత లావణ్య సారిక అంకిత బిజెపి నాయకులు గుడుగుట్ల శ్రీనివాస్ లక్ష్మీనారాయణ చీకట్ల రాజు చంద్రశేఖర్ గౌడ్ శ్రీకాంత్ నాగరాజు ప్రదీప్ సింగ్ వెంకట్ భూమేష్ పురుషోత్తం రాజు దత్తు సాయి రమేష్, తదితరులు పాల్గొన్నారు

### సిరికొండ మండలంలో పర్యటించిన

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న




సిరికొండ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 18 సిరికొండమండలంలో పర్యటించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న సిరికొండ మండలంలోని చిన్న వాల్గొట్ గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులను మరియు నర్సరీలను పర్యవేక్షించడం జరిగింది జిల్లాలో ఐకెపికి 262 కొనుగోలు సెంటర్లు అందుబాటులో ఉన్నాయని సిరికొండ మండలం లో 45 సెంటర్ కేటాయించడం జరిగిందని అందులో ఒక సెంటర్ మినహా అన్ని సెంటర్లు ప్రారంభమయ్యాయని అది కూడా ఈరోజు ప్రారంభమవుతుందని తెలిపారు అలాగే సిరికొండలో శ్రీ లొంకా ఆలయం దగ్గర సిసిటి పనులను పర్యవేక్షించడం జరిగింది మండలంలోని ఎఫ్ఎ లకు టీఏలకు వన సేవకులకు నర్సరీలను శుభ్రంగా ఉంచాలని కోరారు అదేవిధంగా స్థానిక రైతుల లోకల్ రైస్ మిల్లులకు అలాట్మెంట్ ఇప్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కోరారు దీనికి ఆయన జాయింట్ కలెక్టర్ గారితో మాట్లాడి తగు నిర్ణయం తీసుకుంటానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి ఏపీవో రాజశేఖర్ ఎపిఎం సువర్ణ సర్పంచ్ గణేష్ ఉపసర్పంచ్ గోవర్ధన్ గ్రామ కార్యదర్శి సారణ్య, సీసీలు నరసయ్య సత్యానంద్ సి ఎ రాజేశ్వర్ గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

### ఇందిరమ్మ ఇండ్లను

## పరిశీలించిన హౌసింగ్ ఏఈ రాము



ఇస్రోజీవాడి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి): మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లు, లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం అని, అర్హులైన ప్రతి కుటుంబానికి గృహం అందించడమే లక్ష్యమని తెలిపారు. పనులలో ఎలాంటి ఆలస్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరోబర్ కొప్పుల రాకేష్, దుబ్బాక రవి, సురేష్, వాణి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా హౌసింగ్ అధికారికి తమ సమస్యలను తెలియజేసి, త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

### పోడు భూములు, ఇతర రైతు

## సమస్యల పై అధికారులతో సమీక్షా

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 18. (ప్రజాజ్యోతి) చైర్మన్ శ్రీ కోదండరెడ్డి ఆధ్వర్యంలో 17-04-2026 న హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ సమావేశంలో అన్ని కమిషన్ సభ్యులు, గిరిజన రైతు నాయకులు, జిల్లా అధికారులు (ఆర్డీఓ ఎల్లారెడ్డి, ఎఫ్‌డీఓ కామారెడ్డి, ఎస్‌ఈ ఎన్‌పీడీసీఎల్, డీటిడీఓ) పాల్గొన్నారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోడు రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భూ రికార్డుల లోపాలు, సర్వే సమస్యలు, సరిహద్దు వివాదాల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులకు సౌకర్యాలు మెరుగుపరచడం, అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా చూడడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓలు ఎన్ వి గిరి, ప్రభాకర్, డిటిడబ్ల్యూఓ, డిఆర్డిఏ, ఫారెస్ట్, ఎలక్ట్రిసిటీ, వ్యవసాయం, తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తమిళనాడు ఎన్నికల బందొబస్త్‌కు హోంగార్డులు

– మెడికల్ కిట్లు, డ్రై ఫ్రూట్స్ పంపిణి చేసిన ఎస్పీ

– ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి – జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు



మెదక్ ( ప్రజాజ్యోతి) ఏప్రిల్ 18 : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా నుండి విధులకు వెళ్తున్న 18 మంది హోంగార్డ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శనివారం మెడికల్ కిట్లు, డ్రైఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో కూడుకున్నవని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డియస్పి లు సుభాష్ చంద్ర బోస్, రంగా నాథ్, సీఐలు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలందర్, రామకృష్ణ, ఆర్ఎసై నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాణ రక్షణ లక్ష్యం.. హెల్మెట్ ధరిస్తేనే క్షేమం!





నర్సాపూర్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని నర్సాపూర్ పోలీసులు సూచించారు. సిఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఎస్సై-2 జగన్నాథం, ఎస్ఐ శివకుమార్ వినూత్నంగా రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించిన వాహనదారులను ఆపి, శాలువాతో సన్మానించి, రోజా పూవు అందజేసి అభినందించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడితే కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణరక్షణతో పాటు ఎండల నుండి ఉపశమనం లభిస్తుందన్నారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు బిక్షపతి, వెంకన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ రంగంలో సరికొత్త ఆవిష్కరణ

– అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాజా ఆరిఫ్‌కు పీహెచ్‌డీ పట్టా



నర్సాపూర్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.డి. ఖాజా ఆరిఫ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఓయూ రసాయన శాస్త్ర విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ లీలావతి మార్గదర్శకత్వంలో 'హెటెరోసైక్లిక్ సమ్మేళనాల సంశ్లేషణ' అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను వర్సిటీ శనివారం ఈ పట్టాను ప్రదానం చేసింది. పర్యావరణానికి మేలు చేసే 'గ్రీన్ కెమిస్ట్రీ' పద్ధతుల్లో ఆయన రూపొందించిన కొత్త సమ్మేళనాలు బాక్టీరియా, క్యాన్సర్ నివారణకు ఔషధాలుగా ఉపయోగపడతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సమీరా నజ్మీన్, అధ్యాపకులు ఆదెప్ప, రమేష్, అనిత తదితరులు ఆరిఫ్‌ను అభినందించారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును

# అడ్డుకోవడం ప్రతిపక్షాలకు తగదు

– మాజీ జడ్పీటిసి మమత బ్రహ్మం



అల్లాదుర్గం ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం... మహిళల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు ను తెస్తే కాంగ్రెస్, మిత్ర పక్షాలు అడ్డుకోవడం తగదని మాజీ జెడ్పీటిసి మమతా బ్రహ్మం అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో 131 వ రాజ్యాంగ సవరణతో మహిళలకు చట్టసభలలో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేయాలని బిల్లును ప్రవేశపెడితే బిల్లు ను కాంగ్రెస్ , మిత్రపక్షాలు అడ్డుకోవడం తగదన్నారు. గత యాభై ఏళ్లుగా పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును తీసుకురాకపోగా, మహిళల రాజకీయ ఎదుగుదలకు అడ్డుకుంటున్న ఈ పార్టీలకు మహిళలోకం గుణపాఠం చెప్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కృషి చేస్తుంటే ప్రతిపక్ష కాంగ్రెస్ కూటమి బిల్లును అడ్డుకోవడం న్యాయం కాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# ఐనాపూర్‌లో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొమురవెల్లి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):- మండలంలోని ఐనాపూర్ గ్రామంలో సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ ఆధ్వర్యంలో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర రైతులకు త్వరగా అందేలా చూడాలని ఐకెపి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మెరుగు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య, మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, ఉప సర్పంచ్ మల్లం శ్రీనివాస్, లంబ శ్రీకాంత్, మోహన్ రెడ్డి, గొల్ల మల్లయ్య, చెరుకు సుమలత, ఐకెపి సీసీ కవిత, సీఏ మెరుగు నవిత, వివో అధ్యక్షురాలు రేణుక, ఎం పద్మతో పాటు గ్రామ రైతులు మరియు హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దరువు జాతర

25 వసంతాల వార్షికోత్సవం వాల్ పోస్టర్ విడుదల



గజ్వేల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి): ప్రజ్ఞాపూర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద దరువు జాతర పాటను తెలంగాణ ఉద్యమం కోసం ప్రారంభించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా 25 సంవత్సరాల వార్షికోత్సవం వాల్ పోస్టర్ ను గజ్వేల్ కళాకారుల బృందం ఎలా సిద్ధులు, ప్రవీణ్,సోమ్,నరేష్ లు విడుదల చేశారు. ఈసందర్భంగా కళాకారుల బృందం నాయకులు సోమ్ నరేష్ మాట్లాడుతూ దరువు జాతర పాటను గత 25 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రం కోసం ప్రారంభించి ఈనెల 25 ఏప్రిల్ నాటికి 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా 25 వ తేదీన రవీంద్ర భారతిలో కల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సమావేశంలో కళాకారులు లక్మణ్, ప్రశాంత్, బీజేపీ 4 వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్,సల్ల శ్రీనివాస్, కుమ్మరి రమేష్,గుంద్ర నర్సింలు,ఈది యాదగిరి, డాకని దత్తయ్య,రాజి లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

– జిల్లా విద్యాధికారిణి విజయ






మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 18 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకార్యక్రమంలో భాగంగా శనివారం హవేలీ ఘనపూర్ మండల పరిధి లోని....జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లిశ్రీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారిణి శ్రీమతి విజయ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ జిల్లా విద్యాధికారిని విజయ మాట్లాడుతు బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో ఇప్పుడు సకల వసతులు ఉన్నాయని , పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలో లభిస్తుందని, ఇది గ్రామీణ విద్యార్థులకు మంచి అవకాశం అని విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలియజేశారులి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు, యువత గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని మన గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే మన విద్యార్థులను చదివించాలని ఆమె గ్రామస్తుల ఉద్దేశించి అన్నారు .మరియు ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇప్పుడు అన్ని వసతులు ఉన్నాయని వచ్చే విద్యా సంవత్సరం నాటికి మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రభుత్వము కల్పించిన ప్రతి సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. చాలామంది గ్రామీణ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తున్నారని వారికి సులభముగా చదువుకోడానికి ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబులు , కరాటే , యోగా మరియు సందర్శన ప్రదేశాలకు తీసుకపోవడం ముఖ్యమైనటు వంటి విషయాల పైన ప్రత్యేకమైన కోచింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందని, ఇవన్నీ అవకాశాలు సద్వినియోగం చేసుకొని గ్రామీణ విద్యార్థులు మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బడిబాటకు సంబంధించిన కరపత్రంను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఎంఓ అధికారి. రాజు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయు లు శివరాజ్, మల్లారెడ్డి, శ్రీనివాస్ ,. శశి కుమార్, ఎల్లం, రాజు, సంతోషి కుమారి, కృష్ణవేణి, విమల, గంగమణి, స్వప్న రాజేందర్ రెడ్డి, చక్రపాణి శశి కుమార్ రెడ్డి, సందీప్ కృష్ణ , త్యార్ల శ్రీనివాస్, మరియు ప్రజా ప్రతినిధులు గ్రామ యువత విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూగర్భ ఆస్తులకు నష్టం కలవకుండా పటిష్ట చర్యలు

– భూగర్భ తవ్వకాలు జరిపే ముందు సిబియుడి యాప్‌లో రిజిస్టర్ చేసుకోవాలి

– రోడ్డు తవ్వకాల విషయంలో ముందస్తు సమాచారం సంబంధిత అధికారులకు అందించాలి – జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్





మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 18 : సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం విద్యుత్, నీటిపారుదల, టెలికాం), టి ఫైబర్ ,గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అటవీ ,ఇంట్రా గ్రిడ్ అధికారులతో నుండి భూగర్భ ఆస్తులకు నష్టం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖలకు అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీబీయుడి యాప్ ఈ యాప్‌ను భారత ప్రభుత్వం (డాట్ ) రూపొందించింది. దీని ప్రధాన లక్ష్యం డిగ్గింగ్ (తవ్వకం) సమయంలో భూగర్భ లైన్లు దెబ్బతినకుండా కాపాడటం. తవ్వకం ముందు సమాచారం ఇవ్వడం ఎక్కడ తవ్వకం చేయబోతున్నారో ముందుగా యాప్ లో నమోదు చేయవచ్చు. అని తెలిపారు. భూగర్భ సదుపాయాల వివరాలు తెలుసుకోవడం ద్వారాఆ ప్రాంతంలో ఉన్నఫైబర్ కేబుల్స్,గ్యాస్ పైపులు,నీటి లైన్లు ,వంటి వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు. భూగర్భ ఆస్తులకు (పైప్‌లైన్‌లు, కేబుల్స్, పునాదులు) నష్టం కలగకుండా తవ్వకాలు జరపడం చాలా ముఖ్యమని దీనికోసం తవ్వకాలకు ముందే భూగర్భ యుటిలిటీ మ్యాపింగ్ (జీపీఆర్ వంటి సాంకేతికతతో) ఉపయోగించి, అధికారులు, సంబంధిత సంస్థల అనుమతులు తీసుకోవాలన్నారు. మానవీయ పద్ధతిలో జాగ్రత్తగా తవ్వడం, నిపుణుల పర్యవేక్షణ, మరియు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం తప్పనిసరిగా వివరించారు. భూగర్భ ఆస్తుల రక్షణకు తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలపై తవ్వకం చేపట్టే ప్రదేశంలో ఉన్న భూగర్భ కేబుల్స్, పైపులైన్ల సమాచారాన్ని (జీపీఆర్ ఉపయోగించి ముందుగానే గుర్తించాలన్నారు. అనుమతులపై సంబంధిత ప్రభుత్వ శాఖలు (విద్యుత్, నీటిపారుదల, టెలికాం) నుండి అనుమతులు మరియు మ్యాప్‌లను సేకరించుకోవాలని. సూచించారు.:యంత్రాలను (జేసీబీ ) వాడే ముందు, భూగర్భ వస్తువులున్నట్లు అనుమానం ఉన్న చోట చేతితో (మనుషులతో) జాగ్రత్తగా తవ్వాలని సూచించారు.:నిపుణులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో మాత్రమే ఇటువంటి పనులు జరగాలని చెప్పారు. అప్రమత్తతలో భాగంగా:తవ్వకం ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. తవ్వకాలు జరిపేటప్పుడు చట్టపరమైన నిబంధనలను పాటించడం, ప్రజల భద్రతను (ప్రభుత్వ ఆస్తులతో సహా) కాపాడడం మన కర్తవ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి పి వో యాదయ్య, జిల్లా అటవీ అధికారి జోజీ ,. ఈ.డి.యం సందీప్ టి ఫైబర్ మేనేజర్ ఈశ్వర్, టి ఫైబర్ డి ఈ అవినాష్, టి ఫైబర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామ్, మిషన్ భగీరథ అధికారి సంపత్, గ్రిడ్ అధికారి నాగభూషణం, ఈ ఈ పి ఆర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

– అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



సిద్దిపేటఅర్బన్, ఏప్రిల్18(ప్రజాజ్యోతి):- పౌష్టిక ఆహారం అందించడం వలన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా సంక్షేమ అధికారి (డి డబ్ల్యు ఓ) శారద అన్నారు. పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శనివారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యంగా ఉంటే సమాజం బాగుంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 0నుండి 2 సంవత్సరాల వయస్సు పిల్లల ఆరోగ్యం కీలకమని పిల్లకు సరైన పౌష్టికి ఆహారం అందించాలని అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. పిల్లలకు ఫోన్ అలవాటు చేయకూడదని పిల్లలు అన్నం తినే సమయంలో ఆడుకునే సమయంలో ఫోన్లు ఇవ్వడం మంచిది కాదని సూచించారు. ఫోన్ తదేకంగా చూడటం వలన కంటి ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు మానసిక స్థితి కూడా దెబ్బతిశీటుందన్నారు. ఫోన్ నుండి పిల్లలను దూరంగా ఉంచి నేచురల్ ఆట వస్తువులను అందించి ఆరోగ్యంగా ఉండేలా తల్లులు జాగ్రత్త వహించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారంగా ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని చూడాలని అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను పంపి కేంద్రాలను కాపాడుకునేలా తల్లులు చూసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పౌష్టిక ఆహారాన్ని అంగన్వాడి కేంద్రం నుంచి తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల నుండి వచ్చే ఆహారాన్ని కొంతమంది ఉపయోగించుకోవడం లేదు తినడం లేదు.. అన్నట్లు సమాచారం ఉందన్నారు. ఆరోగ్యంగా, బలంగా ఉండాలి అంటే ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అందరం బాధ్యత తీసుకొని బలమైన అంగన్వాడీ కేంద్రాల వ్యవస్థను నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియా న్ డీసీ వెంకట ప్రసాద్, అధికారి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ సృజన సంపత్ యాదవ్, సూపర్వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి నరేష్,ఏ ఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు లావణ్య, సరోజన,విజయ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ఓఆర్ఎస్ పంపిణీ

దౌల్తాబాద్,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) మండలంలోని మాచిన్‌పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు త్రాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ బొక్కల నాగరాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కూలీల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా వాటర్ క్యాన్లతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పని స్థలాల్లో కూలీలు డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. గ్రామపంచాయతీ తరఫున కూలీలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తోపాటు వార్డు సభ్యులున్నారు.



## ప్రజా పాలన పేరుతో

# కాంగ్రెస్ ప్రభుత్వం సమయం వృథా చేస్తుంది



అల్లాదుర్గం ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో హడావిడి తప్ప ప్రజలకు ఒరుగబెట్టిందేమీ లేదని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సాయికుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో ముఖ్యమైన ఆరు గ్యారంటీలలో ఉచిత బస్సు, తప్ప మిగతా హామీలను ఇప్పటివరకు పూర్తిగా నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమం ప్రజల సమయాన్ని వృథా చేయడం తప్ప ప్రజలకు ఏమి చేసింది లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రభుత్వం ప్రజలను మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతూ రెండున్నర సంవత్సరాలు గడిపేందని వెంటనే ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు.

## అంగన్వాడిల్లో ప్రభుత్వ నిర్దేశిత

# మెనూ ప్రకారం ఆహారం అందించాలి

– మద్దెల వనజ స్వామి



దౌల్తాబాద్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గొడుగుపల్లి మొదటి,రెండవ అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ లెవెల్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రెండు కేంద్రాలకు చెందిన కమిటీ సభ్యులు హాజరయ్యారు. కమిటీ చైర్‌పర్సన్ సర్పంచ్ మద్దెల వనజ స్వామి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ నిర్దేశిత మెనూ ప్రకారం ఆహారం తయారు చేసి పిల్లలకు అందించాలన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం కింద ప్రతిరోజూ పోషకాహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వారంలో ప్రతి రోజు అందించాల్సిన మెనూను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజా,ఉప సర్పంచ్ దుర్గని దీపిక, అంగన్వాడి టీచర్లు రేఖ,నాగరాణి తదితరులున్నారు.

# కొడంగల్‌లో అగ్నిమాపక వారోత్సవాలు





## ఎల్ పిజి గ్యాస్, విద్యుత్ కారణంగా జరిగే ప్రమాదాలపై ప్రాక్టికల్ డెమోఎస్ఎఫ్ఓ ప్రభాకర్

**కోడంగల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** అగ్నిమాపక వారోత్సవాలు--2026 (ఏప్రిల్ 14 నుండి 20 వరకు) సందర్భంగా శనివారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని సందీప్ ఎల్పిజి గ్యాస్ గోదాం మరియు శ్రీ రాఘవేంద్ర ఫిలిం స్టేషన్‌లలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి శ్రీ రాఘవేంద్ర ఫిల్లింగ్ స్టేషన్ యజమాని దాసప్ప యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ పిజి గ్యాస్ సిలిండర్ అలాగే విద్యుత్ కారణంగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నియంత్రించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ఫైర్ సిబ్బంది ప్రత్యక్ష ప్రదర్శనలు ఇచ్చారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 లేదా స్థానిక అగ్నిమాపక కేంద్రం నంబర్ 8712699360కు సమాచారం ఇవ్వాలని సూచించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ పంచభూతాలలో అగ్ని ఒకటి అని అగ్ని ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని మాట నిజమే కానీ దానిని ఉపయోగించడంలో మాత్రం మనం ఏ పొరపాటు చేసినా అది మనకు ఎంతో ప్రమాదం కలగజేస్తుంది అనేది అక్షరసత్యం ఒక చిన్న నిప్పురవ్వ ను కలెక్షన్ చేసిన అతి ఘోరమైన ప్రమాదం కలిగించవచ్చు, ప్రాణ నష్టం ఆస్తి నష్టం కలిగించవచ్చు దేశ సంపద ధ్వంసం కావచ్చు కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని ప్రజలకు హెచ్చరించారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గాబరా పడవద్దని మనోత్స్థైర్యం కోల్పోవద్దని జాగ్రత్తతో వ్యవహరించాలని ప్రజలకు పలు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి.ప్రభాకర్, సిబ్బంది పవన్ కుమార్, శివరాజ్, ఎన్ గోవింద్, కె శివప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

## షీ టీం ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో చట్టాలు, సైబర్ నేరాలపై సూచనలు




**కొడంగల్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలికల హాస్టల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై , బాలికలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం వంటి ముఖ్య అంశాలపై విద్యార్థినులకు వివరించారు.

అలాగే డయల్ 100, షీ టీం హెల్ప్‌లైన్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా వంటి సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. మద్యపాన నిషేధం, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నియంత్రణపై కూడా సూచనలు ఇచ్చారు. ఇటీవల పెరుగుతున్న బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల నేపథ్యంలో 1930 హెల్ప్‌లైన్ వినియోగంపై ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హాస్టల్ వరలక్ష్మి మరియు టీచర్స్ , విద్యార్థినులు మరియు షీ టీమ్ మెంబర్ బి స్వాతి , శోభ తదితరులు పాల్గొన్నారు

# చిన్న పిల్లల్లో మెదడు అభివృద్ధిపై అవగాహన





## ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ

**మోమిన్ పేట్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేట్ మండల కేంద్రంలో గల దుర్గం చెరువు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పిల్లలు భాషా నైపుణ్యాలను గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో భాష నైపుణ్యాలను మెరుగుపరచాలంటే వారికి పిక్చర్ కార్డులను మరియు కథలను ఉపయోగించి పిల్లలు మనం మాట్లాడితే తిరిగి మాట్లాడేలా ప్రోత్సహించాలని అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలతో వారికి అర్థమయ్యే విధంగా మాట్లాడుతూ వారికి అవగాహన కల్పిస్తూ పిల్లల్లో మెదడు అభివృద్ధిపై అవగాహన కలగడానికి అవసరమైన ఆటలు మరియు కథలు చెబుతూ వారి నైపుణ్యాలను పెంపొందించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో.. గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ పంచాయతీ కార్యదర్శి సుప్రియ వార్డు మెంబర్లు అంగన్వాడీ రాములమ్మ లక్ష్మి అనసూయ పిల్లలు వారి తల్లులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ రోడ్డుపై బైఠాయింపు

## - ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ,రేవంత్ దిష్టిబొమ్మల దగ్ధం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి) :** జీహెచ్ఎంసీ 53,56 డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో యంజాల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అరెస్ట్ అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ

ప్రధాని నరేంద్ర మోదీ 33 శాతం రిజర్వేషన్లతో మహిళా నేతృత్వంలో అభివృద్ధి'కి బాటలు వేస్తుంటే, కాంగ్రెస్ మరియు 'ఇండి' కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయని రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి ముమ్మాటికీ మహిళా ద్రోహులు అని ఆయన మండిపడ్డారు.మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ కూటమి కాలకూట విషం కక్కిందని, మహిళలందరినీ ఓడించినందుకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కూటమి సంబురాలు చేసుకుంటుందని.. ప్రతి తల్లి, అక్కా, చెల్లి ఇలా అందరికీ ఇది అవమానకరమైన రోజు అని అన్నారు.త్వరలోనే మహిళలంతా కలిసి కాంగ్రెస్ కూటమికి బుద్ధి చెప్పే రోజులు రాబోతున్నాయని, కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలు మాత్రమే కావచ్చు అని అన్నారు.డీలిమిటేషన్ సాకుతో, ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బిజెపికి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం. డూప్లికేట్ గాంధీ. స్టాలిన్, అఖిలేష్ కుటుంబాల మహిళలకు మాత్రమే పదవులుండాలా? మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి మైలేజీ రావొద్దని రాత్రికి రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుట్ర చేశారని, 'నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తాను' అని ఒకరికొకరు డ్రామాలాడుతున్నారని అన్నారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారు మండిపడ్డారు.ఈ ధర్నా కార్యక్రమంలో కొత్త రామ్ రెడ్డి, బచ్చిగాళ్ల రమేష్, తూళ్ల నరసింహ గౌడ్, కొండ్రు పురుషోత్తం, బల్‌దేవ్ రెడ్డి, కారడి శ్రీలత అనిల్, లక్ష్మి, బిక్షపతి, మల్లెల ప్రేమ్, కొలన్ రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్, గుండా కృష్ణ, కంచమోని దాసు, ధారా వెంకటేష్, నాగరాజు, మారగోని విశాల్, కొమ్మం శివ తదితరులు పాల్గొన్నారు.

# ముజాహిద్‌పూర్ అక్కమ్మ చెరువులో యువకుడు మృతి







- ఫైర్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ తర్వాత మృతదేహం వెలికితీత
- ఈతకు వెళ్లిన రామస్వామి గల్లంతు..
- గంటల తరబడి శోధన అనంతరం ఫైర్ సిబ్బంది,
- గ్రామస్తుల సహకారంతో ఆచూకీ గుర్తింపు

**పరిగి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కులకచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. పరిగి మండలం సైదుపల్లి గ్రామపంచాయతీ హీరాపూర్ గ్రామానికి చెందిన వీరాపురం రామస్వామి (24) తన స్నేహితులతో కలిసి ముజాహిద్‌పూర్ గ్రామంలోని అక్కమ్మ చెరువుకు ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈ సమయంలో ప్రమాదవశాత్తు చెరువులోకి దిగిన రామస్వామి నీటిలో గల్లంతయ్యాడు. రామస్వామితో పాటు వచ్చిన యువకుడు రవి వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించగా, స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శోధన ప్రారంభించారు. ఎస్సై రమేశ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు చెరువులోకి దిగి సుమారు నాలుగు గంటల పాటు గాలించినప్పటికీ యువకుడి ఆచూకీ లభించలేదు. తదుపరి ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు కూడా రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. అంధకారం, నీటి లోతు వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ శుక్రవారం రాత్రి నుండి శనివారం మధ్యాహ్నం వరకు నిరంతరంగా శ్రమించి చివరకు మృతదేహాన్ని వెలికితీశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సహకారం అందించగా, స్థానిక యువకులు అలాగే క్యారోటేకర్ సైతం రెస్క్యూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. వారి సమన్వయం వల్ల ఆపరేషన్ సాఫీగా పూర్తైంది. ఈ ఘటనపై మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రమేశ్ కుమార్ తెలిపారు.ఈ ఫైర్ రెస్క్యూలో యం.సేవ్య నాయక్, యంగురువారెడ్డి, ఎన్.చంద్రమోహన్, సి.పాండురంగం, యం.నిరంజన్ పాల్గొన్నారు.

# మోమిన్‌పేట గ్లోబల్ మోడల్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెయిర్










**మోమిన్‌పేట ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేట మండల కేంద్రంలో స్థానిక గ్లోబల్ మోడల్ స్కూల్‌లో శనివారం సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్, సరితలు ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన శాస్త్రీయ ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు వివిధ విభాగాల్లో తమ ప్రతిభను చాటారు. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పత్తి శక్తి వనరులు, రోబోటిక్స్, స్మార్ట్ సిటీల నిర్మాణం వంటి అంశాలపై మోడల్స్‌ను ప్రదర్శించారు. ముఖ్యంగా సౌరశక్తి ఆధారిత పరికరాలు, వర్షపు నీటి సంరక్షణ నమూనాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. శాస్త్రంపై ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ సరితలు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే ఈ సైన్స్ ఫెయిర్ ప్రధాన ఉద్దేశ్యం. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తాం అని తెలిపారు. కార్యక్రమం చివర్లో ఉత్తమ ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఈ సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ మాడల్ స్కూల్ సిబ్బంది శివ ప్రియ,సుమార్, సునీల్, అక్షిత, స్వప్న, తరణం, విష్ణు ప్రియ, సావిత్రి, జ్యోత్స్న, మౌనిక సౌమ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భ్రమరాంబిక మల్లికార్జున ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం







**ఉప్పల్ ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి :** ఈవో చేతుల మీదుగా వెలుగు గుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి కంది శ్రవణ్ రెడ్డి హబ్సీగూడ డివిజన్ వెలుగు గుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీతో టెంపుల్ ఈవో శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన ఆలయ చైర్మన్ గొరిగే మల్లేష్ మెంబర్లు శ్రీకాంత్ రెడ్డి తేజావత్ రాజు నాయక్ కృష్ణా రెడ్డి గుండు రాజన్న, తేజావత్ జ్యోతి మారం దిలీప్ కుమార్‌లకు అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, లక్ష్మా రెడ్డి, మురళీ కృష్ణ, కిషన్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, సుమన్ నాయక్, గోవర్ధన్ నాయక్, సాల్మన్ బాబు, పి రామా రావు, రవి కుమార్, సీహెచ్ లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్ చారి, మామిడాల సంతోష్ రెడ్డి, ఆగం రెడ్డి, జెన్నీ రఘు, విజయ నాయక్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో బద్రుక స్కూల్ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమం

## 2026తో బద్రుక స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఒక మైలురాయిని చేరుకుంది







**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** బద్రుక స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ తన పట్టభద్రులైన విద్యార్థుల విజయాలు విద్యా ప్రస్థానాన్ని వేడుకగా జరుపుకుంటూ,తన మొట్టమొదటి స్నాతకోత్సవ కార్యక్రమం 2026ను శనివారం, ఏప్రిల్ 18, 2026న హైదరాబాద్‌లోని లక్డీకాపుల్, రెడ్ హిల్స్‌లో గల ఎఫ్ టిసిసిఐ లో విజయవంతంగా నిర్వహించింది.విద్యార్థులు విద్యా జీవితం నుండి వృత్తి జీవితంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఈ వేడుక వారికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. పట్టభద్రులైన విద్యార్థుల బృందం సాధించిన విజయాలను గౌరవించేందుకు ఈ కార్యక్రమానికి అధ్యాపకులు,నాయకత్వం, కుటుంబాలు మరియు విశిష్ట అతిథులు హాజరయ్యారు.ఈ సందర్భంగా బద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ ఎస్.అరుణాచలం మాట్లాడుతూ.... స్నాతకోత్సవం కేవలం విద్యాపరమైన విజయాల వేడుక మాత్రమే కాదు,మన విద్యార్థులు బాధ్యతాయుతమైన వృత్తి నిపుణులుగా ముందుకు అడుగుపెట్టే ఒక పరివర్తన ఘట్టం కూడా.ఈ మొదటి స్నాతకోత్సవం మాకు ఎంతో ప్రత్యేకమైనది, ఎందుకంటే ఇది మా తొలి బ్యాచ్ ప్రయాణానికి పరాకాష్టగా నిలవడమే కాకుండా, వృత్తి ప్రపంచానికి వారి అందించే సేవలకు నాంది పలుకుతుంది.వారు ఆత్మవిశ్వాసంతో, ఒక లక్ష్యంతో,పటిష్టమైన పునాదితో ముందుకు సాగడం చూసి మేము గర్విస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమానికి మరింత శోభను చేకూరుస్తూ,ఇన్ఫోసిస్ ఫౌండేషన్ హెడ్ మనీషా సబూ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఆమె కార్పొరేట్ మరియు సామాజిక రంగాలలో తన ప్రభావవంతమైన నాయకత్వానికి ప్రసిద్ధి చెందారు. ప్రస్తుతం ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌లో భారతదేశంలోని అతిపెద్ద సీఎస్ఆర్ కార్యక్రమాలలో ఒకదానికి నాయకత్వం వహిస్తున్న ఆమె, ఇన్ఫోసిస్‌లో కూడా కీలక నాయకత్వ పాత్రలను నిర్వహించారు. వాటిలో 300 మిలియన్ డాలర్ల గ్లోబల్ పోర్ట్‌ఫోలియోను పర్యవేక్షించడం, హైదరాబాద్ క్యాంపస్‌ను దేశంలోని అతిపెద్ద ఐటీ హబ్‌లలో ఒకటిగా మార్చడం వంటివి ఉన్నాయి. పట్టభద్రులైన విద్యార్థులను ఉద్దేశించి శ్రీమతి మనీషా సబూ మాట్లాడుతూ...స్నాతకోత్సవం ఒక ముగింపు మరియు ఒక ఆరంభం రెండింటినీ సూచిస్తుంది - ఇది మీ ప్రయాణాన్ని సమీక్షించుకోవడానికి మరియు ఒక లక్ష్యంతో ముందుకు సాగడానికి ఒక తరుణం.మీరు వృత్తి ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు, నిరంతరం నేర్చుకుంటూ, పరిస్థితులకు అనుగుణంగా మారుతూ,విలువలకు కట్టుబడి ఉండటం ముఖ్యం.బీఎస్ఎం తొలి బ్యాచ్‌ను నేను అభినందిస్తున్నాను,వారు తమ వృత్తి జీవితంలో అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే క్రమంలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

# శివాలయం మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ విగ్ర ప్రతిష్టకు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 18 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నూతన శివాలయం మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ,పోచమ్మ విగ్ర ప్రతిష్ట కు గ్రామ స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు, మాజీ సర్పంచ్ నీరజ వీర సింహారెడ్డి, ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అశ్విని నాయక్, వార్డ్ మెంబర్ కటికే యాదిలాల్, కర్నే రాములు, పెంటల చెన్నయ్య, అశోక్, రామచంద్రయ్య, కర్నే అంజయ్య, కర్నే శ్రీనివాస్, గాడి గోపాల్, ఎడ్ల చెన్నయ్య, కావలి వెంకటయ్య, జంబుల నరేందర్, బైరం వెంకటేష్, కర్నే నారాయణ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ళ నీటి గోస తీర్చిన భగీరథుడు మా ఎమ్మెల్యే

## - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ధర్మ్యా తండా సర్పంచ్ చందు నాయక్







**కొత్తూర్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** పదేళ్లుగా తాండాలో నీటి కోసం గిరిజనులు అల్లాడుతున్నారని.. నీటి సప్లై రాని రోజుల్లో వ్యవసాయ పొలాల నుంచి తీసుకొచ్చి తాగుతున్నారని నేటి సమస్యపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న దృష్టికి సమస్య తీసుకువచ్చిన వెంటనే స్పందించి వెంటనే బోరు మోటర్ పంపించి డ్రిల్లింగ్ చేయిస్తున్నట్లు ధర్మ తండ సర్పంచ్ చందు నాయక్ అన్నారు. శనివారం తండాలో బోరు మోటర్ డ్రిల్లింగ్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు, ధర్మ తండా సర్పంచ్ చందు నాయక్ లు ప్రారంభించారు. నీటి ఎద్దడి తీర్చడంపై గిరిజనులు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి దామోదర్ రెడ్డి ఎక్స్ చైర్మన్ చౌదర్ గూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజన్న తాలూకా బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ అన్న తాలూకా మహిళా అధ్యక్షురాలు రజితక్క కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కృష్ణ కిసాన్ సేల్ మండల అధ్యక్షులు నరసింహా రెడ్డి. ఎస్సీ సెల్ రవి గ్రామ సర్పంచ్ చందు నాయక్ వెల్క గూడ సర్పంచ్ బందయ్య కాస్లాబాద్ సర్పంచ్ కుమార్ గాలిగూడా సర్పంచ్ స్వప్న సత్యం తుమ్మలపల్లి సర్పంచ్ రామచంద్రయ్య డిప్యూటీ సర్పంచ్ రాజు నాయక్ మాజీ సర్పంచులు పాలమూరు యాదయ్య వీరన్నపేట్ సర్పంచ్ సలీం పద్మారావు సర్పంచ్ నర్సింలు ఏదిరా సర్పంచ్ బాలరాజ్ మాజీ సర్పంచ్ మంగ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపయ్య రవి మంగు రాజు రవి రెడ్యా హనుమంతు రాములు శంకర్ గోవింద్ గోబరియా చందర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు బీజేపీ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

## అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని అవమానిస్తూ దేశ పార్లమెంట్ లోక్ సభలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.రాష్ట్ర ఆవిర్భావాన్ని మతపరమైన అంశాల ఆధారంగా ఏర్పడిన దాయాది దేశం పాకిస్థాన్ విభజనతో ముడి పెట్టడం బిజెపి పార్టీకి తెలంగాణ పట్ల ఉన్న వ్యతిరేకతను సూచిస్తోందని.దేశంలో మతం, కులం, ప్రాంతం ఆధారితంగా విభజన అరాజకీయం చేస్తున్న బీజేపీ పార్టీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా మోసం చేస్తూ, ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పార్లమెంట్‌లో తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా చందానగర్‌లో కాంగ్రెస్ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ మాట్లాడుతూ వెంటనే బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, తేజస్వీ సూర్యను పార్లమెంట్ నుండి బహిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్‌ను బలపర్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం సమన్వ యకర్త రఘునందన్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రఘుపతి రెడ్డి,ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి హరి కిషన్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయాజ్ ఖాన్,నల్ల సంజీవ్ కుమార్, అజం, మహిందర్, ఎన్ ఎస్‌యుఐ నాయకులు చంద్రమౌళి నాగరాజు, వినయ్, లవాన్, దేవిడ్, రోహిత్, ముజహిత్ మరియు మహిళా నాయకురాలు జయ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి )
స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే గణిత




శాస్త్రంపై పట్టు అవసరమని, ఇది అన్ని పోటీ పరీక్షల్లో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పాఠశాలలో నిపుణులైన ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ అందిస్తూ, వివిధ స్థాయిల పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని చెప్పారు.
ఇటీవల యూనిఫైడ్ కౌన్సిల్ నిర్వహించిన అంతర్జాతీయ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌లో జతిన్ సిద్ధార్థ (4వ తరగతి), డి. సింధుశ్రీ (6వ తరగతి), క్రిషిక్ ప్రిన్స్ (7వ తరగతి), నడిపెల్లి సహార్ష్ (9వ తరగతి), శివ స్మరణ్ రెడ్డి (9వ తరగతి) పతకాలు, ప్రశంసా పత్రాలు సాధించారు. విజేతలను పుష్పగుచ్ఛాలతో సన్మానించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌కు ఆది శ్రీని వాస్‌ను విమర్శించే స్థాయి లేదు: మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు ఫైర్

వేములవాడ,ఏప్రిల్,18:ప్రజాజ్యోతి
వేములవాడ పట్టణం లో ప్రెస్ మీట్ లో బాల్క సుమన్ మాట్లా డిన మాటలకు పుల్కమ్ రాజు మునిసిపల్ చైర్మన్ సంద్రగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ పట్టణ అధ్య క్షులు మాట్లాడుచు దొరల మో చేతి నీళ్లు తాగే వ్యక్తులకు అభి వృద్ధి ఏం తెలుసుపల్లెటూరులో పల్లె వెలుగు బస్సు లా ప్రతిరోజూ జనం మధ్యల ఉండే నాయకుడు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమావా స్య కు, పౌర్ణమికి వచ్చే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు



ఆది శ్రీనివాస్‌ను విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవా లి అలీబాబా 40 దొంగల్లా గత బీ ఆర్ఎస్ పాలన జరిగిందిఅన్నారు వేములవాడ ఎమ్మెల్యే పై వ్యాఖ్య లనుసహించంబీ ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై చేసిన వ్యాఖ్య లను వేములవాడ కాంగ్రెస్ నా యకులు తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మరియు పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మీ డియా సమావేశంలో మాట్లాడు తూ బాల్కసుమన్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు.
వేములవాడ రాజన్న ఆశీస్సు లతో ఆది శ్రీనివాస్‌కు త్వరలోనే మంత్రి పదవి వచ్చే అవకాశం ఉం దని వారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండున్నర ఏళ్లలోనే పట్టణం ఎంతో అభి వృ ద్ధి చెందిందని, ఇది బీఆర్ఎస్ నే తలు గమనించాలని సూచించా రు. బాల్క సుమన్ అవే మాట లను ప్రజల్లోకి వచ్చి మాట్లాడితే తరిమికొట్టడం ఖాయమని విమ ర్శించారు. గత కెసిఆర్ పాలన అ లీబాబా 40 దొంగల తీరుగా సా గిందని వారు ఎద్దేవా చేశారు.

## పల్లిమక్త అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసన్న...

కొనరావుపేట,ఏప్రిల్.18(ప్రజాజ్యోతి)
కొనరావుపేట మండలం పల్లిమక్త అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిరూ.ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా సర్పంచ్ జిన్న అనుష, హాజరై చిన్నారులకు ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై పోషకాహారం పై అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏనుగంటి దేవేంద్ర,ఆయా జిన్నా కవిత,గర్భిణీలు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## బేతిగల్ గ్రామంలో విషాదం... మాసాడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు

వీణవంక, ఏప్రిల్ 18 ( ప్రజాజ్యోతి )
వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాసాడి మాధవ రావు కుమారుడు మాసాడి శ్రీధర్ రావు అకాల మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ విషాద ఘటనపై పలువురు ప్రముఖులు కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, సీనియర్ పాత్రికేయులు రజాక్, పాపారావు తదితరులు మాసాడి మాధవ రావు కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పారు. శ్రీధర్ రావు మరణం కుటుంబానికి తీరని లోటని, ఈ కష్టకాలంలో తాము అండగా



ఉంటామని వారు పేర్కొన్నారు.గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు. యువకుడి అకాల మరణం బేతిగల్ గ్రామాన్ని విషాదంలో ముంచింది.

# మహిళల జీవితాల్లో చీకటి రోజు:

### కాంగ్రెస్‌పై యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 18( ప్రజాజ్యోతి )
భారత దేశ చరిత్రలో 2026 ఏప్రిల్ 17 మహిళల జీవితాల్లో చీకటి రోజుగా నిలిచిపోయిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించారు. శనివారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
మహిళల రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ గతంలోనూ, ప్రస్తుతం కూడా వ్యతిరేక ధోరణి కొనసాగిస్తోందని ఆయన ఆరోపించారు. 1996లో అప్పటి ప్రధాన మంత్రి హెచ్.డి. దేవగౌడ కాలంలో మహిళా బిల్లు ప్రవేశపెట్టాలనే ఆలోచన వచ్చినప్పుడు కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. అలాగే 1998, 1999, 2002, 2003 సంవత్సరాల్లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టినప్పుడూ కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు అడ్డుకున్నాయని విమర్శించారు.2010లో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యసభలో బిల్లు తీసుకొచ్చినప్పటికీ, దాన్ని లోక్‌సభకు తీసుకురాకుండా నిలిపివేసిందని, ఆ సమయంలో బీజేపీ పూర్తి మద్దతు తెలిపిందని అన్నారు. 2023లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ఆమోదింపజేసిన తర్వాత కూడా అమలు దశలో కాంగ్రెస్ అడ్డంకులు



సృష్టిస్తోందని ఆరోపించారు.
ఆర్టికల్ 334A సవరణ జరగకపోవడం, జనాభా లెక్కలు మరియు డీలిమిటేషన్ ప్రక్రియల కారణంగా బిల్లు అమలులో ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాల్సిందేనని అన్నారు.
కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై కూడా సునీల్ రావు తీవ్ర విమర్శలు చేశారు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలనే నిజమైన సంకల్పం కాంగ్రెస్‌కు లేదని ఆరోపించారు.
మహిళల రిజర్వేషన్ బిల్లు అమలైతే దేశవ్యాప్తంగా మహిళలకు విస్తృత అవకాశాలు లభిస్తాయని, భవిష్యత్తులో బీజేపీ ప్రభుత్వం 2/3 మెజారిటీతో ఈ బిల్లును పూర్తిగా అమలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
కాంగ్రెస్ పార్టీ చర్యల వల్ల మహిళలకు అన్యాయం జరిగిందని, రాబోయే రోజుల్లో మహిళలే వారికి తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.

# జీవన్ రెడ్డి ఎపుడు పదవుల కోసమే పాకులాట..

### అప్పుడు'చెల్లని రూపాయి' ఇప్పుడు ఎలా చెల్లుతుంది?...

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్18(ప్రజాజ్యోతి):
నలభై ఏళ్ల పాటు కాంగ్రెస్‌లో అన్ని రకాల పదవులు అనుభవించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కేవలం మంత్రి పదవి రాలేదన్న సాకుతో పార్టీని వీడటం రాజకీయ నైతికత కాదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, డీసీసీ ప్రెసిడెంట్ నందయ్యతో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. గతంలో జీవన్ రెడ్డిని "చెల్లని రూపాయి" అని విమర్శించిన కేటీఆర్, ఇప్పుడు ఆయన్ని పార్టీలోకి ఎలా ఆహ్వానిస్తున్నారో సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. అప్పుడు చెల్లని రూపాయి ఇప్పుడు బీఆర్ఎస్‌కు ఎలా పనికొస్తుందని ఎద్దేవా చేశారు,"జీవన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి ఉంటే పార్టీని వీడేవారేనా?" అని మంత్రి ప్రశ్నించారు. రాజ్యసభ సీటు లేదా ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చి ఉంటే ఆయన కాంగ్రెస్‌లోనే ఉండేవారని, వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆయన బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మండిపడ్డారు.
దశాబ్దాల కాలం కాంగ్రెస్‌లో ఉండి, ఇప్పుడు ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు



చేయడం సరికాదని హితవు పలికారు. గతంలో కేసీఆర్, కేటీఆర్‌లను తీవ్రంగా తిట్టిన జీవన్ రెడ్డి, ఇప్పుడు వారిని పొగడటం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నిర్వహిస్తున్న సభపై స్పందిస్తూ, అది పార్టీ బహిరంగ సభనా లేక జీవన్ రెడ్డి చేరిక సభనా అనేది స్పష్టం చేయాలన్నారు. పదేళ్ల అక్రమ సంపాదనతో జన సమీకరణ చేస్తున్నారని ఆరోపించారు. "గత ప్రభుత్వంలా మేం అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం లేదు. బీఆర్ఎస్ సభకు నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలని నేనే స్వయంగా కలెక్టర్‌కు సూచించాను. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్నామని అన్నారు
రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# జనగణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

### నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 18( ప్రజాజ్యోతి )
జనగణన ప్రక్రియను పకడ్బందీగా పారదర్శకంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం రోజు



టౌన్ ప్లానింగ్ అధికారులు, జనగణన ఫీల్డ్ ట్రైనర్లతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ల శిక్షణ తరగతుల నిర్వహణ, జనగణన విధుల్లో పాటించాల్సిన నిబంధనలు, తీస్కోవల్సిన చర్యల పై కమీషనర్ దిశా నిర్దేశం చేస్తూ... పలు సూచనలు చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిదిలో త్వరలో చేపట్ట బోయే జన గణన ప్రక్రియను ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలనిడాటా సేకరణలో ప్రతి ఇంటిని సందర్శించిఖచ్చితమైన సమాచారం సేకరించేలా చర్యలు తీస్కోవాలన్నారు. జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు వివరించివారు స్వచ్చందంగా సమాచారం తెలిపేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. జనగణన ప్రక్రియ పై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీస్కోవాలన్నారు. నగర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 666 హౌజ్ లిస్ట్ బ్లాక్ ల ప్రకారం గుర్తించిన ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు 3 విడుతలుగా శిక్షణ తరగతులు నిర్వహించాలని ట్రైనర్లకు సూచించారు. గుర్తించిన 855 మంది ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు బ్యాచ్ ల వారిగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి జనగణన చేపట్టాల్సిన విధివిధానాలు, నిబంధనల, జనగణన విధుల్లో తీస్కోవల్సిన జాగ్రత్త చర్యల పై క్లుప్తంగా వారికి వివరించాలని సూచించారు. డేటా సేకరణ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా శిక్షణ ఇవ్వాలన్నారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మొహియుద్దీన్, టౌన్ ప్లానింగ్ అధికారులు బషీరొద్దీన్, వేణు, శ్రీధర్, ఎంహెచ్ఓ సుమన్, జనగణన ట్రైనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావ పోస్టర్ ఆవిష్కరణ..

గంభీరావుపేట ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద వద్ద,తెలంగాణ , జాగృతి నాయకులు కూర సురేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ జాగృతి పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు.
ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, సామాజిక తెలంగాణ ధ్యేయంగా మహిళలు విద్యార్థులు యువకులకు పెద్దపీట వేస్తూ నీళ్లు నిధులు నియామకాలు గత ప్రభుత్వంలో మనకు సంపూర్ణంగా అందలేదు కాబట్టి ప్రశ్నించు ,పోరాడు పరిష్కరించు అనే నినాదంతో పోరాటం చేసే దిశగా కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా పార్టీ పెట్టకముందే పెద్ద ఎత్తున బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ,పార్టీ నుండి నాయకులు పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కండువా కప్పుకుని జాగృతిలో చేరడం జరుగుతుందిపిలుపునివ్వడం జరిగింది అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి సంస్థ స్థాపించినప్పటి నుండి గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో కవితక్క జాగృతి సంస్థ ద్వారా అనేక ఉద్యమాలు పోరాటాలు సేవా కార్యక్రమాలు చేసి తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకొని



రాష్ట్ర ఆవిర్భావంలో తన పాత్ర చాలా గొప్పది అని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జాగృతి నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, వర్ధ సతీష్, జాగృతినాయకులు,ఎల్లారెడ్డిపేటమండల ఇన్చార్జి, కదిరే భాస్కర్ గౌడ్, ముస్తాబాద్ ఇంచార్జ్, ఎడ్ల రమేష్, మండల నాయకులు, ఓరుసు అశోక్, ఎర్ర నరసయ్య,, రంగారావు, నాయకపు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ వినియోగంతో పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుంది: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ఐ సాంకేతికతను ప్రతి ఒక్కరూ అవలంబించాలి
- సాంకేతిక పరిజ్ఞానంతో సేవల నాణ్యతను మెరుగుపరచాలి
- ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా అందించాలి

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి;
ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా ప్రభుత్వ పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రతి అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించి తమ పనిని మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శనివారం జిల్లాలో నిర్వహించిన ఏఐ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొని



ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం ద్వారా పనుల్లో వేగం పెరగడంతో పాటు సమయాన్ని ఆదా చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను నేర్చుకుని, తమ దైనందిన విధుల్లో అమలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను కేవలం హాజరు పరిమితంగా కాకుండా, అందులో నేర్చుకున్న విషయాలను పనిలో ప్రతిఫలింపజేయాలని అన్నారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన, నాణ్యమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమాలకు సమయపాలనతో హాజరై, పూర్తి స్థాయిలో పాల్గొనాలని, నేర్చుకునే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ ,సంబంధిత అధికారులు,అన్నీ శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం

### జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్

సుల్తానాబాద్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)
రక్తదానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందామని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం తలసేమియా బాధితులకు కోసం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో స్థానిక కోర్టు ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి



గణేష్ తో పాటు పలువురు న్యాయవాదులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, యువకులు రక్తదానం చేసారు. ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వినయ్ కుమార్, బ్లడ్ సెంటర్ మేనేజర్ డాక్టర్ నిరంజన్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. శ్రీకర కో ఆపరేటివ్ సొసైటీ బ్రాంచి మేనేజర్ అంతటి సంతోష్ కుమార్ రక్తదాతలకు పండ్లు , ద్రాక్ష పండ్ల రసాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా తలసేమియా బారిన పడిన చిన్నారుల ప్రాణాలను కాపాడిన వారమవుతామని అన్నారు. రక్తదానం ప్రాణ దానం తో సమానమని అన్నారు. అనంతరం ప్రతిమ హాస్పిటల్ వారి సర్టిఫికెట్స్ ను జడ్జి గణేష్ రక్తదాతలకు అందజేశారు. సరిపిహెక్ట్స్ ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి, న్యాయవాదులు పడాల శ్రీరాములు, బోయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, పెగడ శ్యామ్ సుందర్, కోడం అజయ్, చీకటి సంతోష్, వంగల యుగేందర్ రెడ్డి, బొబ్బిలి శ్యామ్, వేముల స్నేహ, లెక్కల గంగాధర్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి;
పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10వ వార్డులో డ్రైనేజ్ సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వార్డు కౌన్సిలర్ అక్కేపల్లి సుజాత క్రాంతి గారు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన చైర్మన్ మల్లయ్య గారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్ లతో కలిసి శనివారం 10వ వార్డును సందర్శించారు.
ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్న గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కోసం అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, మురికికాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. 10వ వార్డులో కూడా డ్రైనేజ్ సమస్యను పరిష్కరించి, కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం తమ బాధ్యత అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎలక్ట్రిషన్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, జవాన్ వేణులాల్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ: గురజాల



**సత్తుపల్లి ఏప్రిల్18(ప్రజాజ్యోతి)** ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల వేసవిలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు మజ్జిగ కంపెనీని శనివారం డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అని, వేసవిలో ఉద్యోగులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు సంస్థ ఉద్యోగులందరికీ మజ్జిగ పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. వేసవి మొత్తం ప్రతిరోజు ఉదయం 11 గంటలకల్లా ఉద్యోగులకు పంపిణీ చేసేందుకు మజ్జిగ సిద్ధంగా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,వడదెబ్బ నుండి ఉపశమనం పొందాలని డిపో మేనేజర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి,వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, టి ఐ త్రీ జాకబ్, కాంతారావు, ఏ డి సి లు విజయ్ కుమార్, వెంకటయ్య, రమేష్,సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేరండి




**కారేపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామంలో శనివారం నిర్వహించిన బడిబాట అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అజ్మీర శంకర్ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని, తల్లిదండ్రులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు., విద్య అనేది పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ముఖ్యమైన సాధనమని, మంచి పునాది కోసం ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేయాలని సూచించారు. , ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా గ్రామ స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి , పంచాయతీ సెక్రటరీ సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు హరీష్ సమ్మయ్య, ఉమా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### త్రిబుల్ రైడింగ్, హెల్మెంట్ లేని

# వాహనదారులకు టౌన్ ఏసీపీ కౌన్సిలింగ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా నగరంలో హెల్మెట్ లేకుండా త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహనదారులకు ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ.. రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. వేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలు అత్యంత కీలకమన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతీ పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఎస్సై పాల్గొన్నారు.

# విహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

– లవ్ జీహాద్‌ని భారత దేశం నుండి తరిమి కొట్టాలి
– విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి)** లవ్ జిహాద్ నీ భారతదేశం నుండి తరిమికొట్టాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా విహెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా అనేక నగరాలలో(నాసిక్, హైదరాబాదు, బెంగుళూరు, ఢిల్లీ, లక్నో) లవ్ జిహాద్ కేసులు నమోదవుతూ ఉన్నాయనీ, అమాయక హిందూ అమ్మాయిల్ని కార్యాలయాలు, కాలేజీలలో ముస్లిం యువకులు పరిచయం చేసుకొని మాయమాటలు చెప్పి,మోసం చేసి పెళ్లి చేసుకుని వారి జీవితాలను చిన్న భిన్నం చేస్తూ లవ్ జిహాద్ కి పాల్పడుతున్నారనీ, అన్నారు ,ఇలాంటి సంఘటనల వల్ల లక్షలాదిమంది హిందూ మహిళలు వారి జీవితాలు ఆగం చేసుకోవడమే కాక కుటుంబాలతో సంబంధాలు కోల్పోతున్నారనీ, ఇదంతా ఉగ్రవాద మనస్తత్వం కలిగినటువంటి కొంతమంది జిహాదీ ముస్లింలు ప్రణాళిక ప్రకారం హిందూ అమ్మాయిలని లక్ష్యంగా చేసుకొని వారిని ప్రలోభ పెట్టి, మోసం చేసి, మూడో పెళ్లిబి నాలుగో పెళ్లి లు చేసుకుని వారి ఇంట్లో ఉన్నటువంటి కుటుంబ సభ్యులతో కూడా అత్యాచారం చేపిస్తూ.. హిందూ అమ్మాయిల పట్ల వికృతంగా ప్రవర్తిస్తున్నటువంటి సంఘటనలు ఇటీవల కాలంలో దేశంలో అనేకం వెలుగు చూశాయన్నారు, స్త్రీని అత్యంత పవిత్రంగా ఆరాధించే భారతదేశంలో ఇలాంటి సంఘటనలు జరగటం చాలా దురదృష్టకరమని అన్నారు, ఇలాంటి లవ్ జీహాద్ సంఘటనల వల్ల హిందూ సమాజం బలహీనపడటమే కాక దేశ భద్రతకు చాలా ప్రమాదకరమని, కావున వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని భారతదేశం నుండి లవ్ జిహాద్ మూకల్ని తరిమికొట్టాలని డిమాండ్ చేశారు, అనంతరం బజరంగ్ దళ్ జిల్లా నాయకులు సాగర్ మాట్లాడుతూ.. లవ్ జీహాద్ పట్ల హిందూ అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలనీ, ముస్లిం అబ్బాయిల మోసపు మాటలు నమ్మ రాదని అన్నారు, అనంతరం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ కి, జిల్లా కలెక్టర్ ద్వారా మెమొరాండం పంపిస్తూ కలెక్టర్ కార్యాలయం లోని పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు , విభాగ్ మాతృశక్తి సంయోజిక రేగడి విజయలక్ష్మి , విశ్వహిందూ పరిషత్ జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత , బజరంగ్దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ దేవేందర్ , జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరు మురళి , జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ గొడ్ల రాజయ్య , పాల్వంచ ప్రఖండ ఉపాధ్యక్షులు చల్లా లింగన్న , పాల్వంచ కార్యదర్శి దాసరి మాధవరావు, పాల్వంచ సహా కార్యదర్శి వేములపల్లి ప్రవీణ్ , వెంకటరమణ , అగుల్ల యాకయ్య , జట్టి వెంకటేశ్వర్లు , ఆగుళ్ల సుజాత, పలువురు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఐకెపీ వివోల జనరల్ బాడీ సమావేశం



**కారేపల్లి, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గాంధీనగరం ఆఫీస్ నందు శనివారం మండల వివో ఏల సంఘ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా కార్యదర్శి కుర్ర శ్రీనివాసరావు హాజరై ఈ సమావేశంలో వివోల పై జరుగుతున్న పని భారం తగ్గించాలని పనికి తగ్గ వేతనం 25 రూపాయలు ఇవ్వాలని అర్హత ఉన్న వివో ఏ లను సీసీలుగా ప్రమోట్ చేయాలని జీవో నెంబర్ 58 సవరించాలని గౌరవేతనంను వ్యక్తిగత ఖాతా నందు జమ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ కల్పించాలని, ఐడి కార్డులు ఇవ్వాలని ట్యాబు నెట్ సౌకర్యం కల్పించాలని, గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని సమావేశంలో డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సింగరేణి మండల కమిటీ అధ్యక్షులుగా కుర్ర శ్రీనివాసరావు ను, మండల కార్యదర్శిగా ధారావత్ సంగీత, కోశాధికారిగా పప్పుల నిర్మలను, ఉపాధ్యక్షులుగా ధారావత్ బుజ్జి సహాయ కార్యదర్శిగా తురపాకా విజయనిర్మలను, గౌరవ అధ్యక్షురాలుగా ఇరప సువాసిని, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బర్మావత్ కోటి, పోతు రమాదేవి, ప్రచార కార్యదర్శిగా కొలిశెట్టి శ్రీనివాసరావును, గౌరవ సలహాదారులుగా ఎలుక లాజరును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

### జిల్లా జడ్జి మారగాని



**సత్తుపల్లి ఏప్రిల్18(ప్రజా జ్యోతి)** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మండల న్యాయ సేవ అధికారి ఆధ్వర్యంలో కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు న్యాయ చైతన్య సదస్సు (లీగల్ అవేర్నెస్ క్యాంప్) నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆరవ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జ్ మారగాని శ్రీనివాసరావు హాజరైనారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు న్యాయవ్యవస్థల విధులు, సమాజంపై వాటి పాత్ర గురించి దిశా నిర్దేశం చేశారు. మనము మన యొక్క ప్రవర్తనను నియంత్రించుకోవడానికి, సమాజంలో ఒక గుర్తింపుతో జీవించడానికి ఏర్పాటు చేసిన వ్యవస్థను చట్టం అంటారు అని అన్నారు. అందువలన సమాజంలో జీవించే ప్రతి ఒక్కరూ చట్టం గురించి తెలుసుకోవడం చాలా అవసరం అని అన్నారు. అందువలన నేటి యువత విద్యార్థి దశ నుండి చట్టాల ప్రాముఖ్యత గురించి తెలుసుకొని, సత్ప్రవర్తన తో విద్యను అభ్యసించి తద్వారా దేశం గర్వించే పౌరులుగా ఎదగాలన్నారు. అదేవిధంగా నేటి యువత సమాజంలో మీరు నివసిస్తున్న పరిసర ప్రాంతాలలో వివిధ వర్గాల వారికి మీ వంతు ప్రయత్నంలో భాగంగా చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు,తద్వారా సమాజంలో చాలావరకు నేరాలను, దొంగతనాలను, మహిళలపై అనుచిత ప్రవర్తనను, పౌరులను చెడు వ్యసనాల బారి నుండి అనగా మద్యపానం, ధూమపానం, డ్రగ్స్ లాంటి మహమ్మారుల నుండి కాపాడవచ్చు అన్నారు. తర్వాత ఆయన వివిధ రకాల శిక్షలను నిర్ధారించే కోర్టుల గురించి మరియు మరియు నేరం చేసిన స్థాయిని బట్టి పడే శిక్షల రకాలను,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు .ఈ సందర్భంలో విద్యార్థిని, విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. క్షణిక ఆవేశాలకు దూరంగా ఉండాలని, ప్రతిదీ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, సమాజంలో మంచి చెడులను తెలుసుకొని,మంచి మార్గం వైపు వెళ్లాలని, చదివే జీవనాధారం కాబట్టి,ఒక గోల్ పెట్టుకుని చదవాలని, చదువుతోనే స్థిరపడితే సమాజానికి,తల్లిదండ్రులకు గొప్ప పేరును సంపాదించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి యువత మన దేశానికి అతిపెద్ద శక్తి అని అందువలన వారిని చెడు వ్యసనాల బారిన పడకుండా కాపాడడం మనందరి బాధ్యత అన్నారు. అందువలన కళాశాల స్థాయి నుండి నుండి వివిధ రకాల చట్టాల పనితీరు పై విద్యార్థిని,విద్యార్థులు అవగాహన కలిగి ఉండి, చెడు చెడు వ్యసనాల బారిన పడకుండా నవ సమాజ నిర్మాణంలో మీ వంతు పాత్రను పోషించాలన్నారు. తర్వాత కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చలసాని సాంబశివరావు , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఉదయ్ కిరణ్ భార్గవ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామచంద్ర , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు ,విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా బిల్లుకు ఆమోదం.. డీలిమిటేషన్ వద్దు..



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** డీ లిమిటేషన్ సవరించి అన్ని పార్టీల ఆమోదంతో బిల్లును ప్రవేశపెట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ లో జరిగిన సంఘటన లో భాగంగా మహిళా రిజర్వేషన్ బిల్లును డీ లిమిటేషన్ బిల్లు రెండింటిని బిజెపి మోడీ ప్రభుత్వం హడావుడిగా దొడ్డిదారిన నెగ్గించేందుకు , మోసపూరిత ఆలోచన చేసి బిల్లును పాస్ చేయించుకునేందుకు కుట్ర పన్నిందని ఆరోపించారు. ఇట్టి బిల్లును కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు శ్రీ రాహుల్ గాంధీ నేతృత్వంలో అన్ని విపక్ష పార్టీల ను కలుపుకొని జరిగే నష్టాన్ని వ్యతిరేకిస్తూ, విపక్ష పార్టీల ను దేశంలో అన్ని రాష్ట్రాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దక్షిణాది రాష్ట్రాలకి మరియు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అందరి అభిప్రాయాలను సేకరించి, వారి సలహాలు తీసుకొని బిల్లు పెడితే ఎవరికి నష్టం జరుగకుండా చూడాలని వారు అన్నారు. గతంలోనే 2023లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి ఆమోదముద్ర పొందింది సంతకం చేశారు. అట్టి ఆమోదముద్ర పొందిన బిల్లును మరలా తీసుకొచ్చి విపక్ష పార్టీల ను మరియు దేశ ప్రజలను మోసం చేసే విధంగా ఎన్ డి ఏ వారు కుట్ర పన్నారు అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాలరావు ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధులు బూర్లె లక్ష్మీనారాయణ, ఏలూరు శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# అన్నదాతల కోసం తాగునీటి బోరు ఏర్పాటు

– ఏర్పాటు చేసిన బోరు నీటితో దాహార్తి తీర్చుకున్న తాహాసిల్దార్ రమాదేవి
– బోర్ ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించిన తహసిల్దార్



**బోనకల్, ఏప్రిల్ 1 8 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రం నుండి ఆరు కిలోమీటర్ల దూరంలో గల ఆళ్లపాడు గ్రామ ప్రధాన రహదారిలో తాగునీటి కోసం అన్నదాతలు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన ఆ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త టిడిపి నేత మరీదు బరకయ్య కృషితో బోరు ఏర్పాటు చేశారు. కాగా శనివారం అదే దారిలో మోటమర్రి వెళ్లి వస్తు బోనకల్ తహసిల్దార్ మద్దెల రమాదేవి ఆ బోరు వద్ద ఆగి దాహార్తిని తీర్చుకున్నారు. అక్కడే ఉన్న బరకయ్య బోరు ఏర్పాటు గురించి ఆమెకు వివరించగా బోరు ఏర్పాటుకు సహకరించిన దాతలను బరకయ్యను తాహాసిల్దార్ మద్దెల రమాదేవి అభినందించారు. ప్రధానంగా ఆ ప్రాంతంలో రైతులకు, రైతు కూలీలకు వేసవికాలం సమయములో బాటసారులకు సైతం దప్పిక తీర్చుకునేందుకు బోరు ఏర్పాటు చేయాలని గత కొన్నేళ్లుగా ఆ ప్రాంత అన్నదాతల కోరుతున్నారు. బోరు వేసేందుకు నడుం కట్టిన బరకయ్య తొలుత బోర్ వేసేందుకు పారా గంగాధర్ రావుకు చెందిన పొలంలో బోరు ఏర్పాటుకు స్థలము ఇవ్వాలని కోరగా ఆయన స్థలం కేటాయించారు. ఆ తరువాత బోనకల్ ఎస్సై పోదిలి వెంకన్న, పీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ , ఆత్మ కమిటీ చైర్మన్ రాయనపేట సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు ,బోనకల్ కు చెందిన పాస్టర్ ఎర్నెస్ట్ పాల్ తదితరుల సహకారంతో బోరు ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంత రైతుల్లో తమ దాహార్తి బాధ తప్పిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆ ప్రాంతంలో రైతులు తమ పొలాలకు పురుగుమందులు పిచికారి చేయాలన్న పొలాలలో పనిచేసేందుకు కూలీలను తీసుకొచ్చినప్పుడు తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. పరిసరాల్లో తాగునీరు అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టర్లు ఆటోల్లో తాగునీరు తీసుకొని రావలసి వచ్చేది. రైతుల కోరిక మేరకు బరకయ్య దాతలను సమీకరించి వారి ద్వారా బోరు ఏర్పాటు చేసి రైతులకు మేలు చేసినందుకు తాహాసిల్దార్ రమాదేవి అభినందించారు. తాగునీటి బోరు ఏర్పాటులో ఆళ్లపాడు కు చెందిన కాంగ్రెస్ నాయకులు పారా వెంకట మోహన్ రావు ,తోటకూర వెంకటేశ్వరరావు , బుంగ రాములు, కందుల పాపారావు ,మల్లాది లింగయ్య తదితరులు సహకరించారని బరకయ్య తెలిపారు.

# విబీ-జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

– ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి – బికేఎంయు జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు





**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 18,(ప్రజా జ్యోతి)** వి బి– జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీసంశెట్టి పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు, శనివారం పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీలో ఉపాధి కార్మికుల పని ప్రదేశంలో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు, గ్రామాలలో వ్యవసాయ కూలీలు, మధ్యతరగతి ప్రజలు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని గత 20 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పాలకులు తెచ్చిన విధానాలను రద్దుచేసి జాతీయ హామీ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా పేరు మార్చి అందులో ఉన్న వసతులను తొలగించి కూలీలకు నష్టకరమైన పద్ధతులను అవలంబిస్తూ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో టెంట్లు,మంచినీరు,మెడికల్ కిట్లు, ఆయాలు ఏర్పాటు తదితర సౌకర్యాలను లేకుండా చేయడం విచారకరమన్నారు, అదేవిధంగా ఉపాధి కూలీలకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా కనీసం ఏర్పాట్లు చేయకుండా ఉండడం సరైనది కాదన్నారు. ఉపాధి కూలీలకు రోజువారి వేతనం వెంటనే చెల్లించాలని. పని ప్రదేశంలో టెంటు, మంచినీరు, మెడికల్ కిట్లు లాంటి సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల మేరకు ప్రతి ఉపాధి కార్మికునికి కూలి భరోసా కింద సంవత్సరానికి 12,000 చొప్పున రెండు సంవత్సరాలకు కలిపి 24 వేల రూపాయల వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా పని చేసే కార్మికులకు గడ్డపారలు, బొచ్చెలు తదితర పని ముట్లను ఉచితంగా అందించాలని ఉపాధి కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉపాధి కార్మికులను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, నారాయణరావుపేట సర్పంచ్ బండ సరస్వతి , ప్రజా సంఘాల నాయకులు మేక రాంబాబు, గుర్రం నాగయ్య, గంగుల సత్యనారాయణ రెడ్డి, చింతా ప్రశాంత్, పొదిలి వెంకటేశ్వర్లు, పొదిలి భద్రయ్య, గుర్రం నాగలక్ష్మి, చాగల జోగమ్మ, పొదిల కరుణ, తమ్మళ్ళ సాయమ్మ, మేక సుశీల తదితరులు పాల్గొన్నారు.

### నాగారం జగన్నాథపురం

# సబ్ స్టేషన్లలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు

– ఓల్టేజ్ సమస్య నుండి రైతులకు ఊరట

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 18 ,(ప్రజా జ్యోతి)** సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగం గా రైతులకు లో వొల్టేజ్ సమస్య తీర్చేందుకు నూతనంగా పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం సబ్‌స్టేషన్ లో అదనంగా 3.1 మెగావాట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు ఎస్ ఈ మహేందర్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో వోల్టేజి సమస్యతో రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మండల పరిధిలోని రెండు సబ్ స్టేషన్లలో అదనంగా



ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు, మండలంలోని నాగారం సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు లో వొల్టేజ్ సమస్య తీర్చేందుకు 3.1 అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, నేటి నుండి రైతులకు ఓల్టేజీ సమస్య ఉండదన్నారు, ఈ కార్యక్రమంకీ ఎం.ఆర్.టి.బిడి.ఈ వెంకటేశ్వర్లు, ఆపరేషన్ డి ఈ నందయ్య .. పాల్వంచ ఏ డి ఈ హుస్సేన్ . ఎం.ఆర్.టి ఏ డి ఈ రాంబాబు .ఏ ఈ రవీందర్ , సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహిస్తాం

### – జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి): సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా చేపట్టే కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 20



నుండి 26 వరకు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... జిల్లాలో 34 గురుకుల పాఠశాలలన్నాయని, ఇట్టి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంద న్నారు. గురుకుల పాఠశాలలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసు కుంటున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ వివరించారు. సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా చిన్నచిన్న మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటా చారి, సీఈవో సుధీర్, డీఆర్ డిఓ శ్రీనివాస్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకాదేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎస్సీడీఓ జయపాల్ రెడ్డి, డిబిసిడిఓ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

మొదటిపేజీ తరువాయి..

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా



బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# మూన్నాళ్ళ ముచ్చటగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

- కూల్చివేతలు చేపట్టిన రెండు రోజులకే యధావిధిగా ప్రత్యక్షం
- జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేస్తారు.. తిరిగి మళ్లీ మేము వేసుకుంటాం
- జిహెచ్ఎంసి అధికారుల కూల్చివేతలను తేలికగా తీసుకుంటున్న ఆక్రమణదారులు
- రోడ్లపై అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా కఠిన చర్యలు చేపట్టాలి
- ఆక్రమణదారులకు వెన్నులో వణుకు పుట్టేలా అధికారులు కూల్చివేతలు చేపట్టాలి

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి): ఎల్బీనగర్ జోన్ నాగోల్ సర్కిల్ 2 పరిధిలోని విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ నుండి కుంట్లూరు వైపు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా డబ్బాలు, తోపుడు బండ్లు, రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి యదేచ్ఛగా తమ వ్యాపారాలను కొనసాగిస్తూ ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులకు బాటసారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కుంట్లూరు,పసుమాముల,గౌరెల్లి,తారామతి పెట్,తట్టి అన్నారం పలు గ్రామాల నుండి ప్రైవేట్ ఉద్యోగులు, వ్యవసాయదారులు, విద్యార్థులు,కూలీలు, వ్యాపారస్తులు తమ పనుల నిమిత్తం ఉదయం సాయంత్రం వేళల్లో ఈ మార్గంలో రాకపోకలు కొనసాగిస్తుంటారు.ఈ క్రమంలో డబ్బాలు తోపుడుబండ్ల వద్ద కొనుగోలుకు వచ్చే కొనుగోలుదారుల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.ఉదయం సాయంత్రం వేళల్లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని పలువురు వాపోతున్నారు. కొందరు ఆక్రమణదారులు ముందుగా రోడ్డు పక్కన కొంచెం స్థలాన్ని ఆక్రమించుకొని ఆ తరువాత మెల్లమెల్లగా తమ వ్యాపారాలను పెంచుకుంటూ రోడ్లను సైతం ఆక్రమించుకుంటున్నారు. హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు సులబ్ కాంప్లెక్స్ నుండి మదర్ డైరీ వరకు రోడ్డుకు ఇరువైపులా పరిశీలిస్తే ఈ విషయం సుస్పష్టం అవుతుంది. కూల్చివేతలు చేపట్టిన రెండు రోజులకే మళ్లీ ప్రత్యక్షం 2025 ఏప్రిల్ 26న జిహెచ్ఎంసి అధికారులు విజయవాడ జాతీయ రహదారి సులబ్ కాంప్లెక్స్ నుండి మదర్ డైరీ వరకు పోలీసు బందోబస్తు మధ్య జెసిబి ల సహాయంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరిగింది. కూల్చి వేసిన రెండు రోజులు మిన్నకుండిపోయిన ఆక్రమణదారులు మళ్లీ రెచ్చిపోయి డబ్బాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. డబ్బాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని జిహెచ్ఎంసి అధికారులు ముందుగా వారికి సమాచారం అందించడంతో అప్రమత్తమై తమ వ్యాపారానికి సంబంధించిన సామాగ్రిని మొత్తం వేరే చోటికి



జాగ్రత్తగా తరలిస్తున్నారు. ఆక్రమణల తొలగింపు తంతు ముగిసిన అనంతరం రెండు మూడు రోజులు వేచి చూసి తిరిగి యధా స్థానంలో డబ్బాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. అధికారుల హడావుడి ఒక్కరోజే అనే ధీమా ఆక్రమణదారుల్లో కనబడుతోంది జిహెచ్ఎంసి అధికారులు ఎన్నిసార్లు అక్రమ నిర్మాణాలను తొలగించిన తిరిగి రెండు మూడు రోజులకే ప్రత్యక్షమవుతున్నాయని, కూల్చివేతలకు ముందుగా వారికి అధికారులు సమాచారం అందించడంతో వారు తమ వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. డబ్బాలను జాగ్రత్తగా ప్రక్కకు తొలగించడంతో జిహెచ్ఎంసి అధికారులు వెనుదిరిగి వెళ్లిన వెంటనే మళ్లీ ఏర్పాటు చేసుకుంటున్నారు. తొలగించిన డబ్బాలను తిరిగి ఏర్పాటు చేసుకుంటే భారీ మొత్తంలో ఫైన్లు విధిస్తే సమస్య పునరావృతం కాదని ప్రజలు అంటున్నారు.కొందరు తమ వ్యాపారాలను కొనసాగించడానికి డబ్బాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా డబ్బాలకు ముందు భాగంలో తడకలు,ఇనుప రేకులు,ప్లాస్టిక్ కవర్లతో షెడ్ల మాదిరిగా ఏర్పాటు చేసుకొని తమ వ్యాపారాలకు సంబంధించిన సామాగ్రిని రోడ్లపైనే పెడుతున్నారు. కుంట్లూరు రోడ్డులోని మదర్ డైరీ సమీపంలో నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణుని టెంపుల్ ప్రక్కన ప్రియదర్శిని కాలనీకి వెళ్లే రోడ్డులో రోడ్డును ఆక్రమించుకొని డబ్బాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ప్రతి మంగళవారం ప్రియదర్శిని కాలనీ రోడ్డులో కూరగాయల సంత జరుగుతుంది, కూరగాయల కొనుగోల కోసం పరిసర ప్రాంతాల కాలనీ మహిళలు ఇక్కడకు వస్తుంటారు. ఒక ప్రక్క కూరగాయల దుకాణాలు,మరో ప్రక్క అక్రమ డబ్బాల ముందు కొనుగోలుకు వచ్చే వినియోగదారులతో ఈ మార్గంలో కనీసం నడిచి వెళ్లేందుకు కూడా చోటు ఉండకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ వ్యాపారాలు చేసుకునే వారి దగ్గర స్థలాన్ని కేటాయించినందుకు కొందరు నెల నెల అద్దె డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గత సంవత్సరం శ్రీకృష్ణుడి టెంపుల్ వద్దకు మాత్రమే పరిమితమైన ఆక్రమణదారులు ఈ మధ్యకాలంలో మదర్ డైరీ వరకు అక్రమ నిర్మాణాలను ఏర్పాటు చేసుకొని తమను ఏ అధికారులు ఏమి చేయలేరు అనే ధీమాతో తమ వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇంకెన్ని



ప్రాణాలు బలి ఇస్తే అధికారులు స్పందిస్తారు? 2025 మే 21న పసుమాముల నుండి కుంట్లూరు వెళ్లే రోడ్డులో ఏఈజిఐఎస్ ఎల్బీజీ బంకు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం పాలు కావడం జరిగింది.దీనిపై స్పందించిన అధికారులు రోడ్డుకు ఇరువైపుల ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగింది. అక్రమ నిర్మాణాలను తొలగించి సంవత్సరం గడుస్తున్న సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని, ఇంకా ఎన్ని ప్రాణాలు బలిస్తే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చలాన్లు విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు రోడ్డును కబ్జా చేసుకుని తమ వ్యాపారాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్న వారిపై వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది పలుమార్లు శుక్రవారం చలాన్లు విధించి తమ వ్యాపారాలను ఇక్కడి నుండి తొలగించుకోవాలని అవగాహన కల్పించినప్పటికీ వారు పెడచెవిన పెడుతున్నారు. జిహెచ్ఎంసి అధికారులు ట్రాఫిక్ పోలీసులు ఇలాగే చెప్పి వెళ్ళిపోతారు, మేము మాత్రం మా వ్యాపారాలను ఇలాగే కొనసాగిస్తాము అని మొండి ధోరణిలో వారు ఉన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించి భవిష్యత్తులో తిరిగి ఇక్కడ వ్యాపారాలు నిర్వహించకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించి వాహనదారులు, పాదాచారులు,ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆక్రమణలు తొలగిస్తాం

హయత్ నగర్ నుండి కుంట్లూరు మదర్ డైరీ వరకు రోడ్డుకు ఇరువైపులా డబ్బాలు తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకున్న విషయం నా దృష్టికి వచ్చింది,టౌన్ ప్లానింగ్ అధికారులను,ట్రాఫిక్ పోలీసులను సమన్వయం చేసుకొని త్వరలో ఆక్రమణల తొలగింపును చేపడతాము.ఆక్రమణల తొలగింపు అనంతరం ఎవరైనా తిరిగి ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు.

ఎస్.రవీందర్ రెడ్డి
డిప్యూటీ కమిషనర్
సర్కిల్ 11– నాగోల్
ఎల్బీనగర్ జోన్

## మాతా-శిశు సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పూర్తి స్థాయిలో సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి): జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాతా–శిశు సంరక్షణతో పాటు గర్భవతులకు అన్ని రకాల వైద్య సేవలు సమగ్రంగా అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అందిస్తున్న సేవల వివరాలను నిరంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మాతృ మరణాలను పూర్తిగా నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ ప్రస్తుతం 62 శాతం మాత్రమే ఉండగా, దాన్ని 100 శాతానికి తీసుకెళ్లాలని వైద్యులను ఆదేశించారు. టి.బి. రోగుల గుర్తింపు, చికిత్సలో లోపాలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు వివరాలను 'నిశ్చయ్' పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. 14–15 ఏళ్ల బాలికలకు హెచ్పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని, ఇందుకు విద్యా, సంక్షేమ శాఖలతో సమన్వయం అవసరమని చెప్పారు. శిశు మరణాల నియంత్రణకు 'సంకల్ప్' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, జిల్లా ఆసుపత్రుల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. జిల్లాలోని 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జాతీయ ప్రమాణాలు పాటించేలా అవసరమైన మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



ప్రతి వారం ప్రగతి నివేదికలు సమర్పించాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందజేస్తున్న వివిధ రకాల సేవల ను,సాధించిన ప్రగతి లక్ష్యాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్ , ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, కొడంగల్ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ మాలతి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ పద్మ, డిప్యూటీ డిఎంహెచ్ఓ లు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జ్యోతి, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఐటిసి కార్మికుల నిరసన

మొదటిపేజీ తరువాయి..

14వ వేతన ఒప్పందం కార్మికులకు ఆమోదయోగ్యంగా రూ.22 వేలకు తగ్గకుండా చేయాలని, కార్మికులందరికీ 100శాతం అన్లిమిటెడ్ మెడికల్ స్కీంను తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అడ్మిన్ బ్లాక్‌లో కార్మికులంతా నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు.

## దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

బుద్ధి చెబుతారని అన్నారు. ' మోదీకి ఆదరణ పెరుగుతుంది, భాజపా బలపడుతుందనే బిల్లును అడ్డుకున్నారు. మహిళలను చట్టసభలకు రాకుండా అడ్డుకున్నారు. దక్షిణాదికి అన్యాయం జరగదని చెప్పినా సాంకేతిక కారణాలతో మహిళా బిల్లును అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేసి కాంగ్రెస్, విపక్షాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం. డీలిమిటేషన్, 131వ రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనను ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్‌లో ప్రస్తావించలేదని లక్ష్మణ్ అన్నారు.

# హర్మూజ్‌పై మళ్లీ పీటముడి

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్న పోస్టలన్నీ అబద్ధాలేనని, దౌత్య చర్చలపై ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమచారాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా–ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధిని తెరుస్తామని ప్రకటించిన ఇరాన్ మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. శనివారం తాజాగా మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధిని మూసివేసి రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చే వరకు ఈ జలసంధి దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇరాన్ హర్మూజ్‌ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ట్రంప్ శనివారం 'కొన్ని మంచి వార్తలున్నాయని చెప్పుకొచ్చారు. బుధవారంలోగా ఒప్పందం కుదరకపోతే యుద్ధంలో కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని ఆయన అన్నారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ మళ్లీ హోర్మూజ్ జలసంధిని మూసేసింది.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967